# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :02 సంచిక :163 ఎడిటర్ వి.శ్రీనివాసరావు బుధవారం సెప్టెంబర్ 03 2025




2

## ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే మాస్టర్ ప్లాన్:

-తూర్పు తీరానికి మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా ఆంధ్రప్రదేశ్

-ప్రతి ఓడరేవుకు కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన

-జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానించేలా సమీకృత వ్యవస్థ

-పొరుగు రాష్ట్రాల కార్గో రవాణాను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి

-త్వరలో ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్, లాజిస్టిక్స్ యూనివర్సిటీ ఏర్పాటు

-పోర్టుల వద్ద పారిశ్రామిక క్లస్టర్లు, టౌన్ షిప్ ల నిర్మాణానికి ప్రణాళికలు

ఆంధ్రప్రదేశ్ ను తూర్పు తీరానికి ప్రధాన మారిటైమ్ లాజిస్టిక్స్ గేట్ వేగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఓడరేవును జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మార్చేందుకు వీలుగా జల, వాయు, రోడ్డు, రైలు మార్గాలను అనుసంధానిస్తూ ఒక సమగ్రమైన కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఈ కీలక ప్రణాళికతో ఏపీని దేశంలోనే అగ్రగామి లాజిస్టిక్స్ హబ్ గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు.

### దేశీయులపై కేంద్రం కఠిన వైఖరి..

## నేర చరిత్ర ఉంటే దేశంలోకి నో ఎంట్రీ!

-గతంలో నేరాలకు పాల్పడిన విదేశీయుల రీఎంట్రీపై నిషేధం

-వారి కోసం ప్రత్యేక నిర్బంధ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశం

-సరిహద్దుల్లో అక్రమ వలసదారులను అడ్డుకోవాలని సూచన

-పాక్, చైనా, అఫ్ఘనిస్థాన్ దేశస్థులకు కొన్ని ప్రాంతాల్లో ప్రవేశం బంద్

-భారత్‌లో పనిచేసే విదేశీ ఉద్యోగులకు సైతం కొత్త షరతులు

దేశ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో గతంలో నేరాలకు పాల్పడి, దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న విదేశీయులు తిరిగి దేశంలోకి ప్రవేశించకుండా కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది

2



### ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

## 7.8 శాతం వృద్ధి సాధించాం

-ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం

-భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధాని

-భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ

-మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా



2

ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ, ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్ ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు.

## రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

తెలంగాణలో యూరియా లభ్యతపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. నిన్నటికి 9 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని, ఈరోజు రాత్రికి మరో 5 వేల టన్నుల యూరియా వస్తోందని ప్రభుత్వం తెలిపింది.రానున్న వారం రోజుల్లో రాష్ట్రానికి 27,470 టన్నుల యూరియా చేరుకుంటుందని అధికారులు వెల్లడించారు. రైతులెవ్వరూ ఇబ్బంది పడకుండా యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, వరదల కారణంగా పంట నష్టంపై 5 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## టీడీపీకి ఆ ధైర్యం లేదు: జగన్

-నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్

-ఓటర్ల స్వేచ్ఛను చంద్రబాబు హరించారంటూ ప్లకార్డులు ప్రదర్శించిన స్థానికులు

-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజల ఓటు హక్కును కూడా కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. "ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు.గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు" అని జగన్



ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్




ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది.ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది.ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

2



# ఇది రాష్ట్ర భవిష్యత్తును మార్చే మాస్టర్ ప్లాన్:

మంగళవారం నాడు విశాఖపట్నంలో జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్'కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కు ఉన్న సహజ అనుకూలతలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. "మన రాష్ట్రానికి కేవలం మన అవసరాల కోసమే కాకుండా, ఉత్తరాది రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, కర్ణాటక వంటి భూపరివేష్టిత రాష్ట్రాల కార్గో రవాణాకు కూడా కీలక కేంద్రంగా మారే అపారమైన అవకాశం ఉంది. వారి సరుకును ఏపీ పోర్టుల ద్వారానే ప్రపంచానికి చేరవేసేలా ఒక పటిష్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నాం" అని వివరించారు.

**సమీకృత రవాణా వ్యవస్థే కీలకం**

రాష్ట్రంలో లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేందుకు సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. "ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మించబోయే ఓడరేవులను కలుపుతూ జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, ఎయిర్ కార్గో సదుపాయాలు, అంతర్గత జలమార్గాలను అనుసంధానిస్తాం. దీనికోసం ప్రతి పోర్టుకు ఒక ప్రత్యేక కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ ఉంటుంది. గోదావరి, కృష్ణా నదుల ద్వారా సుమారు 1,500 కిలోమీటర్ల మేర అంతర్గత జల రవాణాకు అవకాశాలున్నాయి. వీటితో పాటు, ఒకప్పుడు వాణిజ్యానికి జీవనాడిగా ఉన్న బకింగ్ హామ్ కెనాల్ ను పునరుద్ధరించి కాకినాడ-చెన్నై మధ్య జల రవాణాను తిరిగి ప్రారంభిస్తాం. ఈ చర్యలతో రవాణా వ్యయం గణనీయంగా తగ్గుతుంది" అని చంద్రబాబు అన్నారు. ఈ సదస్సుకు ముందు ముఖ్యమంత్రి, దేశవ్యాప్తంగా వివిధ పోర్టులు, కార్గో కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన, టెర్మినళ్ల ఆధునీకరణ, షిప్ బిల్డింగ్ వంటి అంశాలపై వారితో విస్తృతంగా చర్చించారు. భారీ నౌకలు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా 18 మీటర్ల లోతైన ఓడరేవులు తూర్పు తీరంలో ఏపీలో మాత్రమే ఉన్నాయని, ఇది మనకు సానుకూల అంశం అని పేర్కొన్నారు.

**పోర్టు ఆధారిత అభివృద్ధికి శ్రీకారం**

కేవలం రవాణాతోనే ఆగిపోకుండా, పోర్టుల చుట్టూ ఒక పారిశ్రామిక, ఆర్థిక పర్యావరణ వ్యవస్థను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. "రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ, మూలపేట వంటి పోర్టుల వద్ద పరిశ్రమల ఏర్పాటు, ఆధునిక టౌన్ షిప్ ల నిర్మాణం కోసం దాదాపు 10 వేల ఎకరాల భూమిని సిద్ధం చేస్తున్నాం. ఈ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించేందుకు త్వరలోనే లాజిస్టిక్స్ యూనివర్సిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీలను కూడా ఏర్పాటు చేస్తాం," అని ప్రకటించారు. లాజిస్టిక్స్ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా 'ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్' ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.
రాష్ట్ర జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటాను 3 శాతానికి పెంచే అవకాశం ఉందని, దుగరాజపట్నం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, షిప్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉందని అన్నారు. ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు 15-20 మంది పారిశ్రామికవేత్తలతో ఒక సలహా బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం, మారిటైమ్ రంగంలో ఆవిష్కరణలు చేస్తున్న ఆరు స్టార్టప్ కంపెనీల స్టాళ్లను పరిశీలించి, ఎయిర్ కార్గో ఫోరం ఆఫ్ ఇండియా ఏపీ చాప్టర్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డీబీవీ స్వామి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# దేశీయులపై కేంద్రం కఠిన వైఖరి.
# నేర చరిత్ర ఉంటే దేశంలోకి నో ఎంట్రీ!

.గతంలో భారత్‌కు వచ్చి గూఢచర్యం, ఉగ్రవాద కార్యకలాపాలు, హత్యలు, అత్యాచారాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడి దోషులుగా తేలిన విదేశీ పౌరులను గుర్తించి, వారిని మళ్లీ దేశంలోకి అడుగుపెట్టనీయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని హోంశాఖ స్పష్టం చేసింది. ఒకవేళ అలాంటి వారు దేశంలో ఎక్కడైనా కనిపిస్తే తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సూచించింది. ఇందుకోసం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఇమ్మిగ్రేషన్ ఫారినర్స్ చట్టం (2025) ప్రకారం ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లు లేదా నిర్బంధ శిబిరాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.సరిహద్దుల వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేయాలని హోంశాఖ ఆదేశించింది. అక్రమ వలసదారులు దేశంలోకి చొరబడకుండా నిరోధించేందుకు సరిహద్దు రక్షణ దళాలు, కోస్ట్ గార్డులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపింది. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్, చైనా, పాకిస్థాన్‌లలో జన్మించిన వారికి భారత్‌లోని కొన్ని సున్నితమైన సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించడంపై నిషేధం విధించింది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, లడఖ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రదేశాలకు వారు వెళ్లకుండా చూడాలని పేర్కొంది.అంతేకాకుండా, భారత్‌లో ఉద్యోగం చేయడానికి సరైన వీసా ఉన్న విదేశీయులు సైతం స్థానిక అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీరు, పెట్రోలియం వంటి కీలక రంగాల్లోని ప్రైవేటు సంస్థల్లో చేరకూడదని కొత్త షరతు విధించింది. పర్వతారోహణ వంటి కార్యక్రమాలు చేపట్టాలంటే కూడా తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.

# ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...
# 7.8 శాతం వృద్ధి సాధించాం: మోదీ

భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. "భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి" అని మోదీ అన్నారు.
అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ (%బాజూ%) సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు.సెమీకండక్టర్ల రంగంలో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం 'ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి' పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నీ ఒకే చోట లభించేలా 'నేషనల్ సింగిల్ విండో సిస్టమ్'ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద ప్రకటన వెలువడింది."పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది.

# కష్టాలు ఉన్నా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్న సీఎం చంద్రబాబు.

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్పోరేషన్ వైస్ చైర్మన్ మునిరత్నం.**

**- కుప్పం నియోజకవర్గంలో జోరుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.**

కుప్పం,
రాష్ట్రంలో ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్,కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి.ఎస్. మునిరత్నం అన్నారు. సోమవారం ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కుప్పం నియోజకవర్గంలో ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుడిపల్లి మండల పరిధిలోని గుండ్ల సాగరం గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నో కష్టాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నారన్నారు. పింఛన్లను నాలుగు వేలకు పెంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రైతులకు కూడా సహాయం అందడం జరిగిందన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. శ్రీశైలం నుండి కుప్పంకు 3980 కోట్ల రూపాయల వ్యయంతో కృష్ణమ్మ జలాలను తీసుకువచ్చారని ప్రజలు ఈ విషయాలన్నిటినీ గుర్తుంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. తంబి గాని పల్లి లో: కుప్పం మున్సిపల్ పరిధి లోని తంబిగాని పల్లి లో కాణిపాకం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ కానీపాకం వెంకటేశు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. 19 వార్డులో: కుప్పం మున్సిపల్ పరిధిలోని 19 వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దామోదరం నాయుడు ఇంటింటా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బాలాజీ, వార్డు పరిధిలోని నాయకులు పాల్గొన్నారు. దలవాయి కొత్తపల్లిలో: కుప్పం మున్సిపల్ పరిధిలోని దలవాయి కొత్తపల్లిలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాజీ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్ పింఛన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేలు, స్థానిక నాయకులు, సచివాలయ



ఉద్యోగులు పాల్గొన్నారు. శెట్టిపల్లి లో: కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలం చెందిన శెట్టిపల్లి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సర్పంచ్ రీటా ఎల్లప్ప పంపిణీ చేశారు. పింఛన్లు పంపిణీ సందర్భంగా కృష్ణమ్మ జలాలు కుప్పంకు చంద్రబాబు తీసుకువచ్చారంటూ ఇంటింటా సర్పంచ్ గుర్తు చేస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం.

**- కె.పి.ఎం. డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు.**

కుప్పం
కుప్పం అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని కే పి ఎం డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, తెలుగు దేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు అన్నారు. సోమవారం కుప్పం మున్సిపల్ పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కుప్పం మున్సిపల్ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ మేరకు అభివృద్ధి చేపట్టడం జరుగుతున్నది అన్నారు. చంద్రబాబు నాయుడు కృషివల్లే శ్రీశైలం నుండి కృష్ణా జలాలు కుప్పం చేరుకున్నదన్నారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తరణ విభాగం సభ్యులు 11వ క్లస్టర్ ఇన్చార్జి కే. కన్నన్ పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, టిడిపి నాయకులు తిరుమగల్, నబి, డీకేపల్లి మణి, ముఖేష్, వేలు, రవి, అల్లా భకాష్, సాయి, ఇర్ఫాన్, మోహన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజ నిర్మాణానికి చంద్రబాబు నిరంతరం కృషి.

కుప్పం,సెప్టెంబర్ 01 : రాష్ట్రంలో పేదరికం లేని సమాజం నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు మాజీ డిటిడి బోర్డు పాలకమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగుసార్లు కొనసాగి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడారు.దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు చేయని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తూ పేదల మనిషిగా గుర్తింపు పొందారన్నారు. పేదరిక రహిత సమాజమే లక్ష్యంగా, సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేసి నడిపేందుకు నాడు విజన్ 2020 విజయవంతంగా చేపట్టి ఇప్పుడు స్వర్ణాంధ్ర విజన్ 2047కి శ్రీకారం చుట్టారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడంతోపాటు అసమానతలు తగ్గించేందుకు అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు, దీపం-2, ఎన్ఐఆర్ భరోసా, స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు.దేశంలోనే అత్యధికంగా వృద్ధాప్య పింఛన్ను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, లక్షా 74 వేల పెన్షన్లను అయిదేళ్లలో చంద్రన్న ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా స్వయం ఉపాధి పథకాలను అమలుచేస్తూ లక్షలాదిమంది జీవితాల్లో చంద్రబాబునాయుడు వెలుగులు నింపారన్నారు.పేదలు కడుపునిండా భోజనం చేసేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి లక్షలాది మంది పేదల కడుపు నింపిన ఆదర్శ నాయకుడు అన్నారు. మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి కోటి మంది మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడ్డారు.కట్టెల పొయ్యితో మహిళలు ఇబ్బందులు పడకూదన్న ఉద్దేశ్యంతో దీపం పథకాన్ని ప్రవేశపెట్టారు. మహిళల కళ్లల్లో ఆనందం చూడడం కోసం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తూ అండగా నిలబడ్డారన్నారు. యువశక్తిని ప్రోత్సహించేందుకు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. 30 ఏళ్ల ప్రస్థానంలో 35 లక్షల మందికి పైగా యువతు ఉపాధి కల్పించారని కొనియాడారు. ప్రజా పాలనలో సాంకేతిక విజ్ఞానాన్ని జోడించి ప్రజలకు వేగంగా సేవలందించేందుకు నాడు మీ-సేవ సెంటర్లను ప్రారంభించి ఇప్పుడు వాట్సప్ గవర్నెనస్సు శ్రీకారం చుట్టిం వెయ్యికి పైగా సేవలను ఫోన్లోనే పొందే అవకాశాన్ని కల్పించి మార్గదర్శకుడుగా నిలిచారన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో డ్రిప్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, రాయితీపై విత్తనాలు, ఎరువుల సరఫరా, పగటిపూట 7 గంటలు ఉచిత విద్యుత్, ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయడం వంటి ఎన్నో కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలబడ్డారన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ 2014-19 మధ్య కాలంలో రూ.79,742 కోట్లు వ్యయం చేయగా, అందులో రాయలసీమకు రూ.14,191 కోట్లు, ఉత్తరాంధ్రకు రూ.1832 కోట్లు ఖర్చు చేసి అక్కడి ప్రాజెక్టులను శరవేగంగా నిర్మించారన్నారు. 2024 తరువాత కూడా సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అండగా నిలబడుతున్నారన్నారు.
సర్పంచ్ కు గ్రామీణాభివృద్ధిపై పూర్తి స్వేచ్ఛనిస్తూ 26 వేల కి.మీ. మేర సిమెటు రోడ్లు నిర్మించడంతోపాటు 39 లక్షలకు పైగా కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందజేసి గ్రామాల్లో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా పేద కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కలిగించడానికి పి4 విధానాన్ని ఉద్యమ స్ఫూర్తితో చంద్రబాబునాయుడు ముందుకు పోతున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకు కుప్పం ప్రజల్లో చిరస్థాయిగా స్థానం ఉందని కొనియాడారు.




# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు.

**- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.**

**-మున్సిపల్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ పర్యవేక్షణ.**

కుప్పం,
కుప్పం మున్సిపల్ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ పదాలు వందే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కుప్పం మున్సిపల్ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి నే మున్సిపల్ పరిధిలో పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. స్వయంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కే.ఎం. వేణుగోపాల్, వార్డ్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు. వార్డుల్లో పింఛన్ల పంపిణీ:. కుప్పం మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం నాయకులు జాకీర్, నరసింహులు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. చెక్కునత్తంలో: కుప్పం మండలంలోని చెక్కునత్తం లో సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కనత్తం మణి, టిడిపి నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అతికారి క్రిష్ణ ఆద్వర్యంలో మెగా రక్తదాన శిభిరం

సిద్ధవటం, మండలం విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సి.యం కొణిదెల పవణ్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ, ఆద్వర్యంలో రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 100 మంది జనసైనికులు, పార్టీ నాయకులు, అభిమానులు ఉత్సాహంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అతికారి క్రిష్ణ యువత అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ రక్తం ఇచ్చిన అందరినీ అభినందించి ఆయన చేతుల మీదుగా పండ్లు, ఎనర్జీ డ్రింక్స్ అందించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్ డే డిప్యూటీ సీయం సార్ అంటూ నినాదాలు చేస్తూ ఒకరినొకరు కేకులు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వీర మహిళలు, అభిమాను పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పుట్టలగట్లగూడెంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ముఖ్యఅతిథిగా పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే మరియు జనసేన నాయకులు.జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం పుట్టల గట్ల గూడెం లో జనసేన మండల అధ్యక్షుడు ఆకుల రాకేష్ గ్రామ సొసైటీ చైర్మన్ పారేపల్లి మణిబాబు ఆధ్వర్యంలో పవన కళ్యాణ్ జన్మదిన కేక్‌ను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసే పవనకళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలయికతో ఐదున్నర కోట్ల ఆంధ్రుల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామ్ చంద్రశేఖర్ తో పాటు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి మండల పార్టీ అధ్యక్షులు సాయిల సత్యనారాయణ గోలి అనిల్ ఓటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉప ముఖ్యమంత్రి వర్యుల జన్మదిన వేడుకలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలలో పాల్గొని అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి శ్రీ పవన్ కళ్యాణ్కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈ కార్యక్రమంలో భాగంగా చింతలపూడి జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు అభిమానులు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోసన. చంద్రబాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు. తాళ్లూరి. చిన్నబాబు, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి.రాజశేఖర్ రెడ్డి. పాల్గొని కేక్ ను కట్ చేశారు..అనంతరం. గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు ఆశ్రమం హాస్పటల్ వారిచే ఫ్రీ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో జనసేన, నాయకులు. మండల సభ్యులు, మేనేని. వెంకటప్పయ్య ,గరగంటి. సీతారామయ్య, మరియు కూటమినాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## చింతలపూడిలో వీధి కుక్కల స్వైర విహారం



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడిలో వీధి కుక్కల బెడద ఎక్కువయింది. దారిన పోయే వారిని వెంటబడి మరి కరుస్తున్నాయి. సోమవారం రాత్రి స్థానిక గురుభట్ల గూడెం రోడ్డులో ఒక వీధి కుక్క బీభత్సం సృష్టించింది. ముగ్గురిని వెంటపడి మరి కలిసింది. వారిలో ఇద్దరు మైనర్ బాలురు. వారిని మెరుగైన వైద్య నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు తక్షణమే అధికారులు చర్యలు తీసుకుని వీధి కుక్కలను అటవీ ప్రాంతానికి తరలించాలని వాటి నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుచున్నారు.

## వృద్ధులకు అన్నదానం పెడుతున్న జనసేన వీరాభిమాని నందకిషోర్...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీ ఆఫీస్ పక్కన ఉన్న అనాధ ఆశ్రమంలో జనసేన వీరాభిమాని నందకిషోర్ వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది..



## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ లో పవన్ కళ్యాణ్ గారి అర్చన కార్యక్రమాలు అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో రక్తదానాలు అదేవిధంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకులు తుడుమెళ్ళ మురళి సింగంశెట్టి వెంకటసుబ్బయ్య చిన్ని సుబ్బారావు దద్దం నాగార్జున టిడిపి సీనియర్ నాయకులు లకిడి విజయ్ మస్తాన్ బాబు వంశి నందకిషోర్ మొదలైన వారు పాల్గొన్నారు..



## వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన వైసిపి నాయకులు...



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్):
మన ప్రియతమ నాయకులు దివంగత ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి సందర్భంగా రాచయిపేట లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళిలు అర్పించిన వైసిపి నాయకులు.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రాచయిపేట గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా రవి చంద్రారెడ్డి( మండల కన్వీనర్) చల్ల సుందర్ రామిరెడ్డి (బూత్ కన్వీనర్), మాజీ ఎంపీటీసీ సాంబశివరెడ్డి, ఆదురి శివారెడ్డి (బూత్ కన్వీనర్ ), హరికృష్ణ రెడ్డి (జిల్లా ఆర్గనైజర),సర్పంచ్ నాగేంద్ర, మాజీ సర్పంచ్ టీ.వెంకటసుబ్బయ్య,ఎన్. వెంకటసుబ్బయ్య, కసిరెడ్డి తిరుపాల్ (ఎస్సీ సెల్ అధ్యక్షుడు) సుబ్బరాయుడు, అబ్బిరెడ్డి, నర్సారెడ్డి, లక్ష్మయ్య, వెంకటరమణ,మరియు యువ నాయకులు కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు.

## భాకరాపేట, కల్వర్టుపై ప్రమాద హెచ్చరిక తెలుపుతున్న బెటాలియన్

సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): సిద్ధవటం భాకరాపేట నుండి సిద్ధవటం వెళ్ళు మార్గంలో కల్వర్టు పైన రక్షణకు సంబంధించి ఎటువంటి బ్యారియర్స్ లేకపోవడం వలన తరచూ ప్రమాదాలకు ప్రజలు గురవుతున్న విషయాన్ని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ శ్రీ కె ఆనంద రెడ్డి గమనించి ఈ విషయాన్ని తెలుపుతూ కల్వర్టుపై సేఫ్టీ బ్యారియర్స్ ఏర్పాటు చేయవలసిందిగా %ాజు% మరియు %జుజు% రహదారులు మరియు భవనాల శాఖ కడప వారికి స్వయంగా మాట్లాడి ప్రజా రక్షణ అవసరాల దృష్ట్యా వెంటనే ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడవలసిందిగా తెలియజేయడమైనది. తదుపరి %=ఒదీ% శాఖ వారు చర్యలు తీసుకునే లోపుగా శ్రీ కె ఆనంద రెడ్డి బెటాలియన్ కమాండెంట్ చొరవ తీసుకొని కల్వర్టుపై తాత్కాలికంగా పోల్స్ ఏర్పాటు చేసి ప్రమాద సూచికలను తెలుపుతూ పోలీస్ బారికేడ్ టేప్ రోల్స్ తో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా ప్రజలు బెటాలియన్ పోలీస్ వారి ఔదార్యానికి అభినందనలు తెలియజేశారు.





## కష్టపడి పనిచేసే వారికి వైఎస్ఆర్సిపిలో తగిన ప్రాధాన్యం - : నేదురుమల్లి

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ - విసి.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): రానున్న రోజుల్లో పార్టీబలోపేతానికి పట్టణ , మండల వైఎస్ఆర్సిపి కమిటీ కీలకపాత్ర పోషించాలని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అన్నారు. పార్టీకి మండల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు వంటి కమిటీ బ్యాక్ బోన్ లాంటిదని ఆయన పేర్కొన్నారు. స్థానిక నేదురుమల్లి నివాసం లో ఎన్ జె ఆర్ భవన్ లో మంగళవారం వెంకటగిరి పట్టణ, రూరల్ , డక్కిలి, బాలాయపల్లి మండలాల నూతన కమిటీ సభ్యులు నేదురుమల్లిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులను సత్కరించి పార్టీ ప్రతిష్టతకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. 2027లో రానున్న జమిలి ఎన్నికల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి ని చేసుకునేందుకు పార్టీ సూచించిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కష్ట పడేవారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుదామని పిలుపునిచ్చారు.

## డక్కిలి లో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం వెల్లంపల్లి రోడ్డు ఆవరణంలో ఉన్న మహానేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.మండల వైయస్సార్సీపి అధ్యక్షులు చింతల శ్రీనివాసులు రెడ్డి మాజీ ఎస్ వి బి సి ఛానల్ చైర్మన్ సాయి కృష్ణ యచంద్ర ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, పేద బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు శ్రమపడిన వ్యక్తి, పేద ప్రజల కోసం 108,104, ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.కార్యక్రమంలో డక్కిలి మండలం వైస్ ప్రెసిడెంట్ లు వలిపి ఆంజనేయులు, పొట్టేళ్ల వెంకటరమణ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ ర్ రమేష్ గౌడ్, ఎక్స్ ఎంపీపీ చెంచయ్య, దేవులపల్లి మాజీ సర్పంచ్ మదమాల నారాయణరెడ్డి, ముప్పల్ల మురళీకృష్ణ, డి వడ్డిపల్లిఎంపీటీసీ సమాధి చెంచయ్య, అంబేద్కర్ నగర్ రాజేష్, మాధవయ్య పాలెం శ్రీ హరి రెడ్డి, వేణు నాయుడు,బాలకృష్ణ నాయుడు, వెలికలు మధు రెడ్డి, వేణు, వైఎస్ఆర్సిపి శ్రేణులు నాయకులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.



## వెంకటగిరిలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా వెంకటగిరి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం వెంకటగిరి పట్టణంలో నేదురుమల్లి నివాసంలో స్థానిక ఎన్ జే ఆర్ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్సీపి వెంకటగిరి నియోజకవర్గ%శీ% సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,108 వంటి ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి కీర్తి గడించారని కొనియాడారు.ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రజల పక్షాన వైసిపి పోరాటం కొనసాగిస్తుందని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ, వార్డు కౌన్సిలర్లు, వెంకటగిరి పట్టణ, డక్కిలి, బాలాయపల్లి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డక్కిలి వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులుగా పొట్టేళ్ల వెంకటరమణ యాదవ్

వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి మండల%శీ% వైస్సార్సీపీ ఉపఅధ్యక్షులుగా పొట్టేళ్ల వెంకటరమణ యాదవ్ నియమితులైయ్యారు.
డక్కిలి మండలం లోని నరస నాయుడు పల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు వెంకటరమణ యాదవ్ కు వైసీపీ మండల ఉపాధ్యక్షులు పదవి రావడంతో పలువురు వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి గారికి, వెంకటగిరి నియోజకవర్గ%శీ% నాయకులు బోలింగల మస్తాన్ యాదవ్ గారికి డక్కిలి మండల అధ్యక్షులు చింతల శ్రీనివాసులురెడ్డి గారికి,వైసీపీ నాయుకులు మాదిరెడ్డి ముని రామిరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ నా మీద నమ్మకంతో ఈ పదవిని నాకు ఇచ్చినందుకు పార్టీకి పలు సేవలు అందిస్తూ, పార్టీని బలోపేతం చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు.



# రోడ్డెక్కిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు..

ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

రేచర్ల గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండురంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని



మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిశీలించిన చింతలపూడి ఎమ్మెల్యే, అధికారులు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరుతూ వినతి పత్రాలు అందజేశారు.

# అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిన జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ

ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా గత కొంతకాలంగా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో అనాధరీగా కడుతున్న కట్టడాలపై కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు...!మున్సిపాలిటీలో ఇలా అక్రమ కట్టడాలు కడుతుంటే మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం ఎక్కడ..? గవర్నమెంట్ ఖజానాకి రావలసిన ఆదాయం ..? ఎవరి ఇలాకాలోకి వెళుతున్నది అని పలువురు విమర్శిస్తున్నారు..?

ఇలా అక్రమ కట్టడాలని టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తే మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయం లేకపోతే అభివృద్ధికి ఎలా నోచుకుంటది అనే ప్రశ్న ప్రశ్న గానే ఉన్నది. అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మున్సిపల్ కమిషనర్ కానీ ఆ స్థానిక వార్డు సెక్రటరీ గాని ఏం చేస్తున్నారు అని పలు విమర్శలు కురిపిస్తున్నారు..? ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి మున్సిపాలిటీకి రావలసిన ఆదాయాన్ని చేకూరుస్తారో లేదో అని నగర ప్రజలు వేచి చూడాలి

# చింతలపూడి ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు

ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

దివంగత నేత ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా చింతలపూడి పట్టణ అధ్యక్షులు కొప్పుల నాగు ఆధ్వర్యంలో మారుతీ నగర్ లోని వైయస్సార్ విగ్రహానికి, మార్కెట్ యార్డ్ ఆవరణలో గల వైస్సార్ విగ్రహానికి చింతలపూడి ఫైర్ స్టేషన్ సెంటర్ లో గల వైస్సార్ విగ్రహానికి, సుప్రియన్ పేట లోని వైస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు



అర్పించడం జరిగింది...అనంతరం చింతలపూడి గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పళ్ళు, రసుకులు,రొట్టెలు పంపిణీ చేసి రాజశేఖర్ రెడ్డి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల నాయకుడు సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి కమ్యూనిస్టుల పునర్వీకరణ జరిగినప్పుడే సుధాకర్ రెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అన్నారు. సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సిపిఐ ఆఫీసులో మామిళ్ళపల్లి వసంతరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి విద్యార్థి ఉద్యమం నుంచి చాక్పీసులకై పోరాడి విజయం సాధించి యువజన ఉద్యమంలో 18 సంవత్సరాలకు ఓటు హక్కు కావాలని విజయం సాధించి రాష్ట్ర కార్యదర్శిగా విద్యుత్ సమస్యపై పోరాడి ఆనాటి చంద్రబాబు ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఆ పోరాటం తోడ్పడిందని జాతీయ రాజకీయాల్లో ఎంపీగా ఉంటూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం రూపకల్పనలో సభ్యుడుగా ఉన్నారని ఆయన ఎప్పుడూ కమ్యూనిస్టుల ఐక్యత కోసం పాటుపడే వారిని నిడంబరమైన జీవితాన్ని జీవించారని ఆయన ఆశయాల కోసం అందరూ పనిచేస్తూ దేశంలో ఉన్న మతోన్మాద శక్తులపై పోరాడాలని అన్నారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం మండల కన్వీనర్ పాండురంగారావు ఆర్ వి సత్యనారాయణ రెడ్ స్టార్ నాయకులు డి రంగనాథ్ జనశక్తి నాయకులు భాస్కర్, రాము సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు దొంత కృష్ణ కంచర్ల గురవయ్య జంగా రామచంద్రారెడ్డి బోడా వజ్రం పి సోమశేఖర్ ఐద్వా నాయకురాలు వరలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ ఎం లాజరు ఏఐటీయూసీ నాయకురాలు ఏఐటీయూసీ నాయకులు చేపల్లి శ్రీను గంధం అంజమ్మ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ తో ర్లపాటి రాజు తదితరులు మాట్లాడారు ప్రజానాట్యమండలి కళాకారులు అలెగ్జాండర్ లెనిన్ బాబు విప్లవ గేయాలు ఆలపించారు ముందుగా సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించగా తర్వాత హాజరైనసభ్యులంతా పూలతో శ్రద్ధాంజలి ఘటించారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



చాట్రాయి మండలం, (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలో బూరుగు గూడెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నూజివీడు నియోజకవర్గం జనసేన సమన్వయకర్త బర్మా పణి బాబు చాట్రాయి మండల జనసేన నాయకులు తుమ్మల జగన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన బూరుగు గూడెం జనసేన నాయకులు వెల్లంకి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలబడుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో వెల్లంకి రాంబాబు. రవిబాబు బోనాల లక్ష్మణరావు. శోభన్ బాబు శ్రీరామ్ మూర్తి .శ్రీను బూరుగు గూడెం గ్రామ ప్రజలు జనసేన కార్యకర్తలు పాల్గొని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జన్మదినశుభాకాంక్షలు తెలియజేశారు.

# మధుమణి ఆసుపత్రి ఉచిత సేవలు ప్రశంసనీయం : మంత్రి ఫరూక్

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): మధుమణి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో 35 వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో నిర్వహించారు.

మధుమణి నర్సింగ్ హెూమ్ వైద్యులు ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ మణిదీప్,డాక్టర్ నాగమణి నిర్వహిస్తున్న ఈ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు.సభ ప్రారంభానికి ముందు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ మధుమణి నర్సింగ్ హెూమ్ తరపున 35 సంవత్సరాలుగా చేస్తున్న ఉచిత సేవలు, మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున చేస్తున్న సాంస్కృతిక,సామాజిక ,విద్యా, క్రీడా సేవల గురించి మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.సభా కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మాట్లాడుతూ వరుసగా 35 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం చిన్న విషయం కాదని, దేశంలో మరెక్కడా లేని విధంగా డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ లక్షల రూపాయల వ్యయంతో ఉచిత శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయమన్నారు. శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ 5 రోజులలో యాభై లక్షల విలువ చేసే వంద చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, 5 రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి, అవసరమైన రక్త, వినికిడి పరీక్షలు చేసి, మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ 5 రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతో పాటు వివిధ నగరాలకు చెందిన, దేశంలోనే పేరెన్నిక గన్న చెవి, ముక్కు, గొంతు నిపుణులు డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ దుబే ,డాక్టర్ దీపక్ హల్దిపూర్ ,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శ్రీపతి నాయుడు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ రావు అందించిన ఉచిత వైద్య సేవలకు గుర్తింపుగా గత సంవత్సరం భారతీయ వైద్య సంఘం జాతీయస్థాయి జీవితకాల సాఫల్య పురస్కారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ సదస్సులో అందించి ఘనంగా సత్కరించారన్నారు. డాక్టర్ మధుసూదన రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు.మంత్రి



ఫరూక్ చేతుల మీదుగా ఐదు మందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, డాక్టర్ మధుప్రీతి,అనస్తీసియా వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి,మధుమణి నర్సింగ్ హెూమ్ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖ,మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్, సింధు, చిత్తలూరు శేష ఫణి,చిత్తలూరి రామచంద్రయ్య,చిత్తలూరి రాంప్రసాద్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్,ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మధుమణి ఆసుపత్రి తరపున మంత్రి ఫరూక్ ను ఘనంగా సత్కరించారు. మంత్రి ఫరూక్ శస్త్ర చికిత్సల శిబిరంలో అనస్తీసియా అందించే డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ మాధవి లను సత్కరించి అభినందించారు

# చింతలపూడిలో సందేశాత్మక షార్ట్ ఫిలిం షూటింగ్ నిర్వహణ



ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):

ఏలూరు జిల్లా చింతలపూడి: ఎన్నో సందేశాత్మక షార్ట్ ఫిలిమ్స్ నిర్మించి జాతీయ స్థాయిలో అవార్డులు సొంతం చేసుకున్న ఆర్ ఆర్ క్రియేషన్ ఎర్రగుంటపల్లి గ్రామస్తులు ఉమ్మడి . రాజారావు కథ, దర్శకత్వం వహించిన మరొక్క సందేశాత్మక షార్ట్ ఫిల్మ్ "హెల్మెట్ అనే టైటిల్ జర భద్రం బిడ్డ అనే ట్యాగ్ లైన్ తో వి.వి రాంబాబు రిటైర్డ్ ఇన్స్పెక్టర్ నిర్మించి,నటించిన చిత్రం ఎర్రగుంటపల్లి , చింతలపూడి పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది . హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదము ఇలా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అనే ఇతి వృత్తం కథాంశంగాతీస్తున్న ఈ చిత్రం లో పలువురు సినీ ,టీవీ,ఆర్టిస్టులు పాల్గొన్నారు. వివి రాంబాబు, ప్రత్తి. రవి , గణేష్, కుప్పాల .ఆంజనేయులు,పవన్,లేడి ఆర్టిస్టులు నాగ శ్రీ,నవ్య,సత్యవతి, స్వరూపరాణి పాల్గొన్నారు. దీనికిడూప్ గా అరుణ్ ,ఎడిటర్ గా ఉమ్మడి .యశ్వంత్ చేస్తున్నారు.

# కారంపూడిలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

కారంపూడి (శుభోదయం న్యూస్): కారంపూడి పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద దివంగత నేత మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి16వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహెూర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రజల కోసం సంక్షేమం, ప్రగతి కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పేద ప్రజల కోసం ఉచిత ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందించి ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలను కాపాడారని సందర్భంగా వారు గుర్తు చేశారు. విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పథకంతో లక్షలాది పేద విద్యార్థులకు మేలు జరిగిందని అన్నారు. రైతులకు ఉచితంగా కరెంట్ అందించి రైతులను ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము, చంద్రశేఖర్, వైసీపీ మండల అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, యువజన విభాగ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పిటిసి షేక్ షఫీ, పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, షేక్ ఆరిఫ్, షేక్ అక్బర్, లింగయ్య, బొంకురి నాగేశ్వరావు, జాన్ పాల్, కిల్లా కాశీ, పుల్లారెడ్డి, నాగిరెడ్డి, తదితర వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కారంపూడి మండలంలో కలెక్టర్ విస్తృత తనిఖీలు

కారంపూడి, (శుభోదయం న్యూస్): కారంపూడి మండలంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు విస్తృత తనిఖీలు నిర్వహించారు. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో టీచర్ గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆరవ తరగతి లోని విద్యార్థులను ఇంగ్లీష్, హిందీ చదివించగా, సరిగ్గా చదవకపోవడంతో ఉపాధ్యాయులను విద్యార్థిని, విద్యార్థులకు చదువు సులభమైన రీతిలో బోధించాలన్నారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అన్నం, కూరలు చాలకపోవడాన్ని గుర్తించి విద్యార్థులకు సరిపోయినంత భోజనాన్ని ఎందుకు పెట్టడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ప్రశ్నించారు. వంట సిబ్బందికి షోకస్ నోటీసులు జారీ చేస్తామన్నారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు .

పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ, ఓపి విభాగము, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ తనిఖీ చేశారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పి. అరుణ్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక నిధులు ఖర్చు చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పేదలు మాత్రమే ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వైద్యులు పేదల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మానవత్వంతో వారికి వైద్యం అందించాలన్నారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు ఆసుపత్రికి వస్తున్నారని వైద్య సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారా, ప్రతి వార్డులో అన్ని రకాల పరికరాలు ఉన్నాయా లేదా వివరాలడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది బాగా పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ వారికి తెలిపారు.






పట్టణంలోని ఎరువుల గూడౌన్స్ లలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడ యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉంచాలన్నారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువుల గూడౌన్స్ లో, విక్రయ కేంద్రాలలో వీధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. డీలర్లు రైతులకు ఎమ్మార్పీకి మించి ఎరువులు అమ్మినా, యూరియాకు వేరే ఎరువులు లింకు చేసి అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించాలని చూసిన ఆయా షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.



# వైఎస్ రాజశేఖర రెడ్డికి ఘన నివాళ్లు అర్పించిన నల్లేరు విశ్వనాథ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈ రోజు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా,బద్వేల్ నియోజకవర్గ వైస్సార్సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు వారి ఆఫీసు వద్ద ఉదయం 10:30 గంటలకు వైఎస్సార్ గారి విగ్రహమునకు పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం పోరుమామిళ్ల ప్రధాన రహదారిలోని వైఎస్సార్ సర్కిల్ వద్దనున్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ఎదురుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గములోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజల మధ్య లేకపోయినా, కోట్లాది గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారుపేదవాడి ఆకలి తీర్చడమే తన ధర్మంగా భావించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహొన్నత నాయకుడు.108 %-% 104 అత్యవసర సేవలు, రైతుల రుణమాఫీ, ఆరొగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, కిలో రెండు రూపాయలకు బియ్యం వంటి విప్లవాత్మక పథకాలతో సామాన్యుడి జీవనోపాధికి అండగా నిలిచారు..

# పామాయిల్ కార్మికులవి ప్రాణాలు కావా?

## -రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జిల్లా గౌరవ అధ్యక్షులు పి రామకృష్ణ

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): పామాయిల్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి, ప్రభుత్వం పామాయిల్ కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం యు టీ ఎఫ్ భవనం లో టీ. సత్యనారాయణ అధ్యక్షతన పామాయిల్ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభ జరిగింది.పామాయిలు గెలలు కోస్తూ విద్యుత్ షాక్ తో చనిపోతే అధికారులు, ప్రభుత్వం స్పందించరా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు విమర్శించారు.

సోమవారం నాడు జంగారెడ్డిగూడెం చింతలపూడి,టీ నర్సాపురం, జీలుగుమిల్లి, ద్వారకాతిరుమల, లింగపాలెం, కామవరపుకోట 150 మంది పామాయిల్ కార్మికులు ఈ మహాసభలో పాల్గొన్నారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా తీశా సత్యనారాయణ జి సత్యనారాయణ హరీష వహించగా ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పామాయిల్ కార్మికుల పరిస్థితి దినదినగండంగా ఉందని అన్నారు. పామాయిల్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యానవన శాఖ, కార్మిక శాఖ మరియు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పామాయిల్ కార్మికులు బల్పశు లవుతున్నారని మండిపడ్డారు. ప్రమాదాల్లో చనిపోయిన పామాయిల్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఈ రెండు నెలల కాలంలోనే సుమారు 5మంది పామాయిల్ కార్మికులు విద్యుత్ షాక్ తగలే చనిపోయిన జిల్లా అధికారులు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం, సీతానగరం టీ నర్సాపురం మండలం బొర్రంపాలెం, జెగ్గవరం జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం జీలుగుమిల్లి మండలం స్వర్ణవారిగూడెం గ్రామాల్లో పామాయిల్ కార్మికులు విద్యుత్ షాక్ తగిలి చనిపోతే వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే,ఎంపీ కనీసం నోరు మెదకపోవడం సిగ్గుచేటు అన్నారు. పామాయిల్ కార్మికుల్ని మనుషులుగా కూడా చూడకపోవడం దుర్మార్గపు చర్యని మండిపడ్డారు. పామాయిల్ కార్మికులు తలుచుకుంటే ఒకరోజు సమ్మె చేస్తే ఈ జిల్లాలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీలు నడుస్తాయా అని ప్రశ్నించారు. పేదల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోరని మండ్డిపడ్డారు. రైతులు రోడ్డెక్కితే స్పందించే ఎంపీ కార్మికులు రోడ్డు ఎక్కి గొడవ చేసిన కనీసం కనబడట్లేదా అని ప్రశ్నించారు. జిల్లా అధికారుల కనుసనల్లోనే పామాయిల్ ధరలు నిర్ణయిస్తుంటే పామాయిల్ తోటల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు చట్టాలను ఎందుకు అమలు చేయడం లేదని మండిపడ్డారు. జీవో నెంబర్ 73 ను అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు వైఫల్యం చెందారని విమర్శించారు. అనంతరం వ్యవసాయం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రవి. మాట్లాడుతూ పేదవాడి బ్రకతూ సెటిల్ మెంట్ తోనే ముగిసి పోవాలా అని ప్రశ్నించారు. వీళ్లకి కనీసంగా ఇన్సూరెన్స్



కల్పించాలన్నారు. ఇంకా ఎంత మంది కూలీలు చావులు విద్యుత్ శాఖ అధికారులు పొట్టన బెట్టుకుంటారని మండిపడ్డారు. పామాయిలు గెలలు కోస్తున్న కూలీలు చావులేనా?ఈ చావుల నివారణకు విద్యుత్ అధికారులు అవగాహనా కల్పించాలన్న ఆలోచన కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. దీనికి బలి అయిపోతున్న వారి కుటుంబాల అర్ధనాధాలు ఎవరికి చెప్పుకోవాలన్నారు. దీనిపైన ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మహాసభలో సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు పి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుఎం. జీవరత్నం, ముత్యాలమ్మ, యు వెంకటేష్, దుర్గ పామాయిల్ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ, శ్రీను, హరీష్, రమేష్ రాంబాబు వెంకటాపురం గ్రామ సర్పంచ్ గారు హాజరైనారు. వీరితో పాటు మరో 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో మీలాదున్నబి ఉర్సు ఉత్సవాలు

సిద్ధవటం, మండల విలేఖరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని ఎగువపేట తత్తుమియా మసీదు ఆవరణంలో మంగళవారం ఉర్సు ఉత్సవాలు ఆ సరే షరీఫ్ జరగనున్నట్లు ముత్తవల్లి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి తెలిపారు. ఏ ఉరుసు ఉత్సవాలు మంగళవారం బుధవారం అబ్దుల ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఏ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రంలో ఉన్న భక్తులు కూడా విరివిగా పాల్గొని ఆస్సారే షరీఫ్ ను తిలకిస్తారు అన్నారు.




మంగళవారం సిద్ధవటం సయ్యద్ జవహర్ భాష ఇంటి నుండి గంధము బయలుదేరి దారి పొడవునా పకీరుల మేళతాళాలతో విన్యాసములు చేసుకుంటూ దర్గా వద్దకు చేరుకొని సదింపులు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులందరూ పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జంగారెడ్డిగూడెం పట్టణంలో అంబరాని అంటాయి

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీని పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా ర్యాలీలో పాల్గొని జనసేన కార్యకర్తలను ఉత్సాహపరిచారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, పవన్ కళ్యానూ ప్రజల కోసం పోరాడే ప్రజానాయకుడు. ఆయన పుట్టినరోజు ప్రజా ఉద్యమానికి ప్రేరణనిస్తోంది. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, పట్టణం నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు ఘనంగా పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించిన.... గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు

పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శు భోదయం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా పామూరు టౌన్ నందు వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘనంగా అర్పించిన వైయస్ఆర్సీపీ పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి , ఎంపీపీ గంగసాని లక్ష్మి , జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి , యదాల వెంకటసాయి, బుజ్జి భాయ్ ,గట్ల విజయ భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ టీచర్ నాయబ్ రసూల్ , అంబటి కొండారెడ్డి, గోవిందయ్య , శ్రీరామ్ శ్రీనివాసులు, షేక్ గయాజ్ ,తుపాకుల ఆంజనేయులు,ఇర్రి కృష్ణ రెడ్డి , పిరికిటి వెంకట నారాయణ, కోడూరి రామసుబ్బారెడ్డి, గాయకవాడ సుభాషిని , పందిటీ లక్ష్మి,కందుల శ్రీనివాసు రెడ్డి, మిరియం రామారావు, అంచూరి సత్యం రెడ్డి, బద్రి స్వామీ రంగారెడ్డి , ఉడుముల మధుసూదన్ రెడ్డి , మొరబోయిన రాధా కృష్ణా,మిరియం పరమేశ్వరరావు, చల్ల సుబ్బారావు, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం,నాగి రసూల్ ,దేవెండ్ల గురుస్వామి , బద్దిపూడి చిట్టి బాబు, సుభాషిని,లక్ష్మి , నారాయణ, ప్రేమ్, కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, రేగలగడ్డ నాగరాజు, షేక్ రసూల్, షేక్ నాగూర్ భాష ,చింతం బాలి రెడ్డి, బోసు రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, మస్తాన్ రెడ్డి, జొన్నలగడ్డ ప్రహల్లాద, మన్నెం మాధవ,ఏలిక అచ్చయ్య, మితికల బాలకృష్ణ, కోటపాటి మాలకొండయ్యా, సూరిపోగు నారాయణ, పోలు మోహన్ రెడ్డి,చెనికెల వెంగలరావు,ఆంధ్ర యేసు,ఆంధ్ర చిన్న,, ముడియాల అనంతరెడ్డి,మంచికంటి మధుసూదన్ రావు, పబ్బత్తి సూరి, గాజులపల్లి శ్రీనివాసులరెడ్డి, పోతుల రమేష్,షేక్ ఖాజావలి, పేరం కొండారెడ్డి, మోరబోయిన రాధాకృష్ణ, తుమ్మా పిచ్చిరెడ్డి,దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, షేక్ మహబూబ్ బాష,కోటపాటి వెంకటస్వామి రెడ్డి, కోటపాటి రవి, కోటపాటి లక్ష్మీ నారాయణ, బెజవాడ ఇజ్రాయెల్, బోయల్లా తిరుపతి రెడ్డి, బోయల్లా మాధవ, బోయల్లా మల్లికార్జున రెడ్డి, బొట్లా హజరత్, దండు చిన్న తిరుపతి రెడ్డి, గాజులపల్లి బాబు, మూలే కోటిరెడ్డి, వేముల రాంబాబు, మూలే బయ్యపురెడ్డి,పేరం మాధవరెడ్డి,మిరియం పరమేశ్వరావు, సీదనబోయిన పెద్దన్న, తాళ్ల నాగేశ్వరెడ్డి, గంధం దానం, గంధం యేబు, పోలినేని చిన్న శ్రీనివాసులు, మాట్లే కొండలరావు, షేక్ షరీఫ్, తాతపూడి జయరావు, గంధం ఎలియేజెర్, షేక్ నాయబ్ రసూల్ (బడే ), పి కటాక్షం, గంధం చార్లెస్, సురేష్, ఎస్జెల్, నీరుకట్టు కొండలరావు, నీరుకట్టు శ్రీనివాసులు, అట్లూరి యాకోబు, మేడబలిమి దిలీప్,చిట్టెటి చిన్న, పావులూరి నారాయణ,అంబావారపు శేషిరెడ్డి, పాలకొండు హజరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ఈ రోజు అనగా తేది :02.09.2025 న దోర్నాల మండలం లోని హాసనాబాద్ మరియు జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ప్రత్తి పంట లో పచ్చ దోమ, తెల్ల దోమ, గులాబీ రంగు పురుగు నివారణ చెర్యలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.అలాగే మిరప పంట లో పై ముడుత నివారణకు వేప నూనె 5%ఎశ్రీ%/ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ అలాగే తెల్ల దోమ నివారణకు పసుపు పచ్చని జిగురు అట్టలు ఎకరానికి 10 పెట్టలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో %ఝుఝు% రవి కుమార్, %జష్ఝు% శిరీష, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదల గుండె చప్పుడు డాక్టర్ వైయస్సార్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16 వ ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నియోజవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో ఆయన విగ్రహానికి పాలాభిషేకం పుష్పాభిషేకం, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆయన గురించి ఎన్ని మాట్లాడుకున్నా కూడా తక్కువే ఈ యొక్క ఆంధ్రప్రదేశ్ లో ప్రతి నిరుపేద గుండెల్లో చప్పుడుగా ఉండేవాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు అనేకం ఉన్నాయి వాటిల్లో ఇందిరమ్మ ఇల్లు కొన్ని లక్షలలో హయంలోపేదవాళ్లకు అందజేసినారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రతి యొక్క పేదవాడికి వైద్యం అందేలాగా అంబులెన్స్ ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యశ్రీ, పథకాలు ద్వారా కొన్ని వందల జబ్బులనీ ఆరోగ్యశ్రీలో చేర్చి ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యాన్ని అందించారు. అదేవిధంగా ముస్లిం కు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి పేదవాళ్లు వికలాంగులైన నిరుపేదలైన వృద్ధులు అయినా వితంతువులు అయినా మైనార్టీలు,బీసీలు అయినా ఎస్సీ ఎస్టీలు అయినా ప్రతి ఒక్కరికి కూడా పెన్షన్



ఇప్పించింది ఘనత మన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేస్తున్నాను. అయితే ప్రస్తుతం కొన్నీ లక్షల వేల పెన్షన్లను కుంటి సాకుతో చూపించి తొలగించడం జరిగింది. అంతటి దుర్మార్గమైన పాలన జరుగుతుంది అదే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అయితే స్వర్ణ యుగము లాగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఆర్కాడ్ శేఖర్, గోపాల్ యాదవ్, జీవికే రెడ్డి,పసల సుమతి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి

దోర్నాల, మండల రిపోర్టర్ – ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం రైతు బాంధవుడు, పేదల ఆరోగ్య ప్రదాత, పేద విద్యార్థుల విద్యా ప్రదాత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు దివంగత డా. "వైస్.రాజశేఖర్ రెడ్డి" గారి 16వ వర్ధంతి సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు "శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్" గారి ఆదేశాల మేరకు దోర్నాల మండల కేంద్రంలో నటరాజు సెంటర్లో గల వైఎస్ఆర్ విగ్రహం కి పాలాభిషేకం చేసి పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకి బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన.... బోయళ్ల నారాయణరెడ్డి, చెరుకుపల్లి వెంకటరెడ్డి





పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):
చంద్రశేఖరపురం పట్టణంలో మహా లక్ష్మమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి సీతారాముని దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు పాల్గొని అనంతరం యాదవల బజార్లో ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపం వద్ద పూజలు నిర్వహించి సిఎస్పురం పట్టణంలో పలు వినాయక మండపాలు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సింగల్ విండో చైర్మన్ టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి మరియు సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోకల మాలకొండయ్య, వరికూటి హనుమంతరావు, సంగిశెట్టి పేరయ్య నాయుడు, మన్నేపల్లి రవికుమార్, మన్నేపల్లి కార్తీక్, బోయిన రాయుడు, సంగిశెట్టి శ్రీను, సంగిశెట్టి రమేష్, ఎస్ ఎస్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం దోర్నాల నటరాజ్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకులు పందు నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. జై జనసేన పవన్ కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరంలో జనసేన పార్టీ



వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాకనాటి పృథ్వీరాజ్ కార్యకర్తలు కిట్టు వెంకీ బాజీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తవ్వా విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): హామీలు అమలు చేయకపోవడం పై కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే నిలదీయాలని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు పిలుపునిచ్చారు. మంగళవారం పామూరు మండలం రేగిచెట్లపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన మరియు తవ్వా విద్యాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ –మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఇంచార్జి దద్దాల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి బాబు



మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు అండ్ కో ఇష్టారాజ్యంగా హామీలను ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక నేడు అన్ని వర్గాలను దారుణంగా మోసగిస్తోందన్నారు.'తల్లికి వందనం','అన్నదాత సుఖీభవ'పథకాలు అరకొరగా అమలు చేసిచేతులు దులుపుకోవడంసీఎం చంద్రబాబు కపటత్వానికి నిదర్శమన్నారు.'ఆడబిడ్డ నిధి 'ద్వారా ప్రతి నెల రూ. 1500 అందిస్తామని నేడు మరిసిపోయారన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదని మండిపడ్డారు. ఇప్పటికి గ్రామాల్లో పరిశీలిస్తే చాలా పథకాలు ప్రజలకు అందలేదన్నారు. టీడీపీ నాయకులు ఇళ్ల దగ్గరకు వస్తే ప్రభుత్వం బాకీ పడ్డ మొత్తాన్ని ఇవ్వాలని నిలదీయాలన్నారు..

ఈ కార్యక్రమం లో గంగసానీ లక్ష్మి ,గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య,తవ్వా విద్యాసాగర్ రెడ్డి,శీలం నారాయణరెడ్డి ,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,కటికల వెంకట రత్నం,శ్రీరామ శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్,మితికల బాలకృష్ణ, అమ్మవరపు మోహన్ రెడ్డి, పోలు మోహన్ రెడ్డి, జిల్లెల్ల తిరుపతి రెడ్డి, ధనలక్ష్మి ,బోయల్ల మాధవ రెడ్డి,అములూరి దానమయ్య, గోడి నారాయణరెడ్డి, ఎలిక అచ్చయ్య,తవ్వా మాలకొండ రెడ్డి, అంబవరపు శేషరెడ్డి, గాజులపల్లి నారాయణరెడ్డి, మూల సుబ్బారెడ్డి, చింతలచెరువు సుబ్బయ్య, మూల బయ్యపు రెడ్డి, వేటూరి మల్లయ్య, ముసునూరి మాధవ, ముసునూరి మాల్యాద్రి ,పాలకుర్తి కోటేష్, పాలకుర్తి నరేంద్ర ,పాలకుర్తి నవీన్, జక్కు సుబ్బారెడ్డి, మూల కోటిరెడ్డి ,మూల రవి, గాజులపల్లి బాబు, వేముల మధు, వేముల రాంబాబు, వేముల మాలకొండయ్య, వేముల మనోహర్, మూల ఓబుల్ రెడ్డి, ఇల్లూరి కొండయ్య, చిన్న వెంకటరెడ్డి, ఇల్లూరి, ఇల్లూరు జనార్దన్ రెడ్డి, ఇల్లూరి వెంకటరామిరెడ్డి, బోయిళ్ళ



తిరుపతిరెడ్డి ,కంబాల నాగార్జున ,తవ్వ పెద్ద మాలకొండయ్య, తవ్వా రమణారెడ్డి, తవ్వ రాజశేఖర్ రెడ్డి, తవ్వ చిన్న మాలకొండ రెడ్డి ,తవ్వా లక్ష్మీరెడ్డి ,తవ్వా కృష్ణారెడ్డి ఇల్లూరి ,ఇల్లూరి సుబ్బారెడ్డి ,వేముల నాని తదితరులు పాల్గొన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళులు

నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, సెప్టెంబర్ 02(శుభోదయం న్యూస్) : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కన్వీనర్ రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా స్థానిక బస్టాండ్ కోడలిలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు, పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చిన ప్రజా నాయకుడు,మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించారని కొనియాడారు.

ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, సెప్టెంబర్ 02 (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో జనసేన యువ నాయకుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో బాణా సంచాలు పేలుస్తూ డిప్యూటీ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి పల్లెలకు రహదారులు శానిటేషన్ పల్లె వెలుగులు వంటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేశారన్నారు. పంచాయతీలకు నిధులు సమయానికి అందేలా చర్యలు తీసుకొని పారదర్శక పాలనకు అడుగులు వేస్తున్నారన్నారు. ఆయన కృషితో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొత్తదిశలో సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కదిరి బ్లూమున్ విద్యాసంస్థల ఇంచార్జ్ శివ శంకర్, లాయర్ అశ్వత్ కుమార్ నల్లచెరువు మండల కన్వీనర్ రవికుమార్,ఉపాధ్యక్షుడు ప్రసాద్ నాయక్,అంజి,చిన్నపరెడ్డి,అంజిబాబు,జనసేన,వర్ల భరత్ కుమార్,బడ,రవి,శ్రీకాంత్,మహేష్,డివి సురేష్,జనసేన నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెంగళ శెట్టి బాబురావు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





పామూరు, మండల రిపోర్టర్ – బండి రమేష్ (శుభోదయం న్యూస్): జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన జనసేన నాయకులు వెంగళ శెట్టి బాబురావు ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ మాటకి కట్టుబడి తత్వం రాజకీయాల్లో విలువలకు పట్టం స్పందించే హృదయం అన్ని కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానుల కార్యకర్తల ప్రజల దీవెనలతో మీరు నుండు నూరేళ్లు వర్ధిల్లాలి మరెన్నో విజయ శిఖరాలు అందుకోవాలి పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో మీ సహకారం మరువలేనిది అని తెలియజేస్తూ మరొకసారి ఆయన పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు,టిడిపి నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పట్టణ అధ్యక్షులు అమీర్జాన్, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, పట్టణ యువత అధ్యక్షులు మెంట నరసింహారావు, మొబీనా మౌలాలి, గద్దె శేషు, నీటి సంఘాల చైర్మన్ పాలపర్తి రమణయ్య, జనసేన నాయకులు సందాని, కొండా నరసింహులు, తోట రవికుమార్, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జనసేన నేత భవనాశి వాసు ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల జనసేన నేత భవనాశి వాసు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భవనాశి వాసు జనసేనలో చేరిన తర్వాత మొదటిసారిగా పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పద్మావతి నగర్ లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవనాశి వాసు, భవనాశి నాగ మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలను నంద్యాల జిల్లా టిడిపిప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ డి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . జనసైనికుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించారు, జనసైనికులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్ ): కలసపాడు సెప్టెంబర్ 2 జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్బికళ్యాణ్ జన్మదిన వేడుకలు బద్వేల్, గోపవరం కలసపాడు మండల కేంద్రం ల లో హనుమాన్ టెంపుల్ లో అర్చన కార్యక్రమం తదుపరి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేయడం జరిగింది. సాయంత్రం కలసపాడు లో ప్రభుత్వ పాఠశాలలో మొక్కల పంపిణి కార్యక్రమం ఫారెస్ట్ ఆఫీసర్స్ ఆధ్వర్యం లో జరపడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ బద్వేల్ నియోజకవర్గ జనసేన నాయకులు భవనాసిబిఈశ్వర్ రెడ్డి, తుడిమేళ్ల మురళి,గోపవరం మండల ఇంచార్జి చాడ శ్రీకాంత్ రెడ్డి,పోరుమామిళ్ల మండల నాయకులు గంధంషెట్టి చంద్ర,కోటపాటి వెంకటేష్,నీటి సంగం అధ్యక్షులు కొర్రపాటి సురేంద్ర,గోపవరం నాయకుడు తుడిమేళ్ల సురేంద్ర,బలిజ సంగం అధ్యక్షులు సింగంశెట్టి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన.... మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట, మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్):తేది :02.09.2025 అనగా మంగళవారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %ు% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడాకుల అశోక్ సూచనమేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ.ఉమ్మడి రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 1978లో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా గెలిచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు.1980 నుంచి 1983 వరకు గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, విద్య వంటి మంత్రి పదవులను నిర్వహించారు.2004లో ఆయన ప్రారంభించిన "పాదయాత్ర" ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా నిలిచిపోయింది. ఈ పాదయాత్రతో వైఎస్సార్ అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు చేరువయ్యారు.2009 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి, రెండవసారి ముఖ్యమంత్రి అయ్యారు. పావల వడ్డీ, ఔటర్ రింగ్ రోడ్,108,పెన్షన్ లు, రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో ప్రజలకు దగ్గరై ఎన్నో సంక్షేమాలతో ప్రజల మనసును గెలుచుకున్న గొప్ప నాయకుడు,పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేశారు.సెప్టెంబర్ 2, 2009న, చిత్తూరు జిల్లాలో పర్యటిస్తుండగా ఆయన ప్రయాణించిన హెలికాప్టర్ నల్లమల అడవుల్లో కూలిపోవడంతో మరణించడం కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి రాష్ట్రాల ప్రజలకు తీరని లోటు, ప్రజల గుండె చప్పుడైన ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు హాజరు అయ్యారు.

# కాలేశ్వరం ప్రాజెక్టు పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

## -ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):కాలేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సిబిఐ కి అప్పగించడం కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.. కల్వకుంట్ల చంద్రశేఖరరావు గొప్పగా నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్ర రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి కుట్ర జరుగుతుందని అన్నారు.. సిబిఐ విచారణ పేరుతో కెసిఆర్ హరీష్ రావు లను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని ఇందుకు కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్టాన్ని మంట కలపడమే కాకుండా ఈ అంశాన్ని సిబిఐ విచారణకు సిఫార్సు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాను.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుట్రలను బిఆర్ఎస్ శ్రేణులు ప్రతిఘటించాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కోరారు. బిజెపి ప్రభుత్వానికి సిబిఐ అస్త్రంగా మారి ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతుందిఅంటున్న రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పై తన వైఖరిని స్పష్టం చేయాలి కాకులమర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేసారు.





# అంబేద్కర్ నగర్ వినాయక మండపాన్ని సందర్శించిన.... మూసాపేట్ సెక్టార్ సబ్ ఇన్స్పెక్టర్ గిరీష్ కుమార్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 02: కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో కర్క మహేష్, రమేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మూసాపేట్ సెక్టార్ గిరీష్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు, అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క డాకయ్య, కర్క మహేష్, భరత్,కర్కలోహిత్ రాజ్,కర్క జితేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సులభ రీతిలో పాఠాల అవగాహనకు టిఎల్ఎం మేళా



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బీర్కూర్ మండల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల టిఎల్ఎం మేల బీర్కుర్ హైస్కూల్లో జరిగింది. టి.ఎల్.ఏం మేళాను ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకన్నగారు మాట్లాడుతూ టి ఎల్ ఎం ను వాడి బోధించడం ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారు అని తెలియజేయడం జరిగింది. టిఎల్ఎం నేలను నిర్వహించడం వల్ల ఉపాధ్యాయుల్లో సృజనాత్మకత, వినూత్న రీతిలో బోధనా పద్ధతులు, అభ్యసన ఫలితాలు మెరుగుపరచుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండిఓ, సూపరిండెంట్, రఘు, యమ రాములు,బసవరాజు,శశికాంత్,తదితరులు పాల్గొన్నారు. వీటిలో బెస్ట్ టిఎల్ఎం లను జిల్లా స్థాయికి పంపిస్తామని ఎంఈఓ గారు తెలియజేయడం జరిగింది

# తిమ్మంపేట కొసవాడ గణపయ్య వద్ద అన్నదానం

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో గజ కరుణ యూత్ ఆధ్వర్యంలో కొసవాడ వినాయకుడి దగ్గర అన్నదానం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల సత్యనారాయణ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగపేట రెండో ఎస్సై సురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో శానం నవీన్, తిరుముల, యాగ్గడి అర్జున్,అల్లే సాధానందం, పూజారి పూర్ణయ్య,భక్తులు పాల్గొన్నారు



# సమ్మన తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం బెంగళూరులో సమ్మన తిరుపతి ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పండుగ వాతావరణం లో జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, తమ ఆనందాన్ని వ్యక్త పరుస్తూ పవన్ కళ్యాణ్ బర్త్ డే కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, రోశయ్య, కాలేసు, సాయి, మోహన్ బాబు, చిరంజీవి సురేషు,అశోక్ పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు.

# బాలినేని ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన మాదాసు రమేష్ బాబు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)
: జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 2 న హైదరాబాద్ లో ని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి వర్యులు శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి గారి స్వగృహం నందు పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నాయకులు %ఎ%. ప్రవీణ్ కుమార్ రెడ్డి,జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ జడ బాల నాగేంద్రయాదవ్,జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ కన్వీనర్ చీకటి వంశీదీప్,సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యుడు మాదాసు రమేష్,రాజు,అన్వర్,వెంకట రెడ్డి,సురేష్ నాయుడు,మురళి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల చిల్ రోడ్డు సెంటర్ లో బీసీ సంఘం ఆఫీస్ నందు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

బాపట్ల, (శుభోదయం న్యూస్) : బాపట్లలో పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసిన సీనియర్ జనసేన పార్టీ బీసీ నాయకులు చిరంజీవిల నరసింహారావుకి ఘన సన్మానం: చిన్ననాటి నుండి చిరంజీవి అభిమానిగా ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్ అభిమానిగా పార్టీకి ఎన్నో తన వంతు సేవలు అందిస్తున్న మహోన్నతమైన వ్యక్తి బీసీ నాయకుడు నరసింహారావు: అటువంటి వ్యక్తుల్ని జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుర్తిస్తారని కోరిన పలు సంఘాల ప్రజలు: పదవులు ఉన్నా లేకపోయినా పవన్ కళ్యాణ్ కోసం పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తా చిరంజీవిలా నరసింహారావు అన్నారు: ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ ఉన్నతమైన స్థాయి ఉన్న లేకపోయినా మాకు ఉన్నదాంట్లో నిరంతరం జనసేన పార్టీకి సేవ చేస్తున్న చిరంజీవి నరసింహారావు అన్న చేతుల మీదగా బీసీ సంఘం ఆఫీసులో కేకు కట్ చేయించి పూలమాలతో ఘనంగా సన్మానించారు, అదేవిధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బీసీలను గుర్తించి వారికి ప్రత్యేక స్థానం కల్పించాలని తెలియజేశారు, అదేవిధంగా నరసింహన్న బీసీలను అనేక సభ్యత్వాలు చేర్చిన ఘనత ఆయన అన్నారు, పార్టీకి అభ్యున్నతికి కృషి చేసే వారిని గుర్తిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు, అనంతరం బీసీ సంఘం ఆఫీసులో కేక్ కట్ చేసి కూటమి నాయకులు జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తన ప్రాణ మిత్రుడు హైదరాబాద్ సుధాకర్, బడుగు బలహీన వర్గాల నాయకులు పోలయ్య, బీసీ నాయకులు లీల, పొట్టి శ్రీరాములు కమిటీ నాయకులు గంటా శంకర్రావు, ఆమంచి ప్రసాదు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



జీలుగుమిల్లి: (శుభోదయం న్యూస్)
మండల కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్యతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి ఆనందం పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "ప్రజల ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మార్గదర్శకం మనందరికీ శక్తి, స్ఫూర్తిని ఇస్తాయని ప్రజాసేవే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.
ఈ వేడుకలో జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు విస్తృతంగా పాల్గొని పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల మానసిక సామర్థ్యాలను గుర్తించాలి

## -మానసిక వైజ్ఞానిక ప్రదర్శనలో మైండ్ పవర్ స్పెషలిస్ట్ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం

భూదాన్ పోచంపల్లి, (శుభోదయం న్యూస్):
పిల్లలలో మానసిక సంకల్ప సామర్థ్యాలను గుర్తించి వారిని సానుకూలంగా ప్రేరేపిస్తే వారిలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పదునెక్కుతాయని, చదువులో అభ్యసన వైకల్యాలు రాకుండా ఉండాలంటే వారి మనసుని మెప్పించే విధంగా వినోదంతో పాటు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ మైండ్ పవర్ స్పెషలిస్ట్ మరియు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. భూదాన్ పోచంపల్లి జెవిఎస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున విద్యార్థులకు మనోవైజ్ఞానిక మానసిక వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ కరీం మాట్లాడుతూ విద్యార్థులలో చదువు పట్ల ఏర్పడుతున్న ఆటంకాలను అధిగమించాలంటే వారికి మనోనిర్మాలత అవసరమని, పిల్లలకు కేవలం చదువు చదువు అంటూ మానసికంగా వేధించవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలను అంతర్జాలం, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని కోరుతూ చదువు పట్ల ఆశావహంగా ఆలోచించే విధంగా వినోదంతో కూడిన అంశాలతో చదువుపై శ్రద్ధను పెంచే మైండ్ అప్ డేట్ టెక్నిక్స్ ను ప్రయోగాత్మకంగా ప్రాక్టీస్ చేసి చూపించారు. పిల్లలకు శారీరక శ్రమను కలిగించే ఆటలను నేర్పించాలని, పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెరగాలంటే వారికి వినోదం తో కూడిన అంశాలతో అంతర్గతంగా దాగివున్న తెలివితేటలను బహిర్గత పరుస్తేనే వారు సృజనాత్మకత శక్తితో చదువులో రాణిస్తారని డాక్టర్ కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మెమోరీ కాంటెస్ట్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. పిల్లలు బాల్యం నుంచి వారి మనసులో ఉత్తమ ఆలోచనలను ప్రభావితం చేసే విషయాలను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని అందుకు తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటు లో ఉన్న హెల్ప్ లైన్ లోగోను ఆవిష్కరించారు, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం ఈ హెల్ప్ లైన్ ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటుందని విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలకు 040-35717915, 9440488571 పై సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం పిల్లలలో వినోదం తోపాటు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు అంతర్జాతీయ మెజీషియన్ రామకృష్ణ తన వరల్డ్ రికార్డు చేసి మ్యాజిక్ అంశాలు పిల్లలతో పాటు పెద్దలను కూడా అత్యంత ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పోచంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సరస్వతి విద్యా మందిర్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, జిబ్లాక్ పల్లి చైతన్య గ్రామర్ స్కూల్, జూలూరు గాయత్రి విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఉపయోగం లేని భూ భారతి

## - బి ఆర్ ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రమేష్



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ధరణిని బంగాళాఖాతంలో కలపాలి అన్న మీరు మరి భూభారతిని ఎక్కడ కలపాలియూరియా దొరకక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు కనుమరుగైన యువ వికాసం కోసనాలిక కు మందు వేస్తే ఉన్న నాలిక ఊడినట్లు అన్న సామెతల భూ భారతి ఉందని,ధరణిని బంగాళాఖతంలో వేయాలని అన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న భూభారతితో రైతులకు ఏమి ప్రయోజనం చేకురుతుందో చెప్పాలని బిఆర్ఎస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ అన్నారు.మంగళ వారం మంగపేట మండలం రాజుపేటలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహరావు అధ్యక్షతన బిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగ రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ తో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అది నేర్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో తొక్కలని ప్రగల్బాలు పలికి ధరణి స్థానం లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతితో రై తులకు ఒరిగింది ఏమీ లేదని,ధరణిలోనే ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభించిందని కొత్తగా వచ్చిన భూ భారతితో భూమి సమస్యలు తిరక పోగ మరెన్నో కొత్త సమస్యలు ఉత్పన్న మై రైతులు నానా రకాల ఇబ్బందులకు గుర వుతున్నారని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని జూన్ రెండు కే ఇస్తానన్న రాజీవ్ యువ వికాసం ఇప్పటివరకు ఊసే లేదని,ఇందిరమ్మ ఇండ్లు రైతు ఋుణ మాఫీ,మహిళాల నెలకు 2500 వందలు,గ్యాస్ సబ్సిడీ,తులం బంగారం,మహిళాలకు స్కూటిల హామీలు ఎటు పోయినవి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు అన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హమిలతో గద్దెను ఎక్కి ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెలదీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎప్పటి కప్పుడు ప్రజలకు వివరిస్తూ టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ వచ్చే స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహ రావు,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, జిల్లా జీవ వైవిద్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, మండల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కర్రీ శ్రీను తెలంగాణ ఉద్యమ కారుడు మల్లికంటి శంకర్, ఎస్డి హుస్సేన్, గ్రామ అధ్యక్షులు చదల వాడ సాంబశివ రావు,రాయ సాహెబ్, వెళ్లేలచెరువు విశ్వేస్వరావు,పొదె తేజ తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాంగ పరిరక్షణ మహా సబను విజయ వంతం చేయాలి

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):తెలంగాన రాష్ట్ర అంబెద్కర్ యువజనసంఘం వ్యవ స్తాపకులు డా,, జె బి రాజు సర్ రాష్ట్ర అద్యక్షులు సి హెచ్ అవిలయ్య అద్వర్యములో హైదరాబాద్ లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ మహాసభను విజయవంతం చేయాలి అని మంగపేట మండల అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు ప్రదానాకార్యదర్శిలు గుగిల్ల సురేశ్ జానాపట్ల జయరాజు తెలిపారు డా,, బాబా సాహెబ్ అంబెద్కర్ రచించిన భారత రాజ్యాగాన్ని కాపాడు కోవలసిన అవసరం అన్ని సామాజిక వర్గలమీద ఉంది కావున ఇట్టి మహా సభ అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులతో ఏర్పాటు చేయటం జరుగుతుంది కావున మండలములోని అన్ని సామాజిక వర్గాల వారు అంబెద్కర్ అబ్యుదయ వాదులు యువనసంఘం నాయకులు హజరై విజయ వంతం చేయలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు గుగ్గిల్ల సురేష్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస చారి పూసల నర్సింహారావు జాడి రాంబాబు తదితరులు పాలొగొన్నారు

# పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీస్ రివర్స్మెంట్ విడుదల చేయాలి

## -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవి తేజ టి.ఎల్ రవి

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీమార్స్మెంట్ విడుదల చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఎస్ హాస్టల్ మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగటి రవితేజ, టి ఎల్ రవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు 8150 కోట్ల పైచిలుకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల గాక పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువులు మార్గమధ్యలో ఆగిపోతున్నాయి అన్నారు దాంతోపాటు సంక్షేమ హాస్టల్లోనే 7,8 పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల గాక సంక్షేమ హాస్టల్ వార్డెన్ లు అప్పుల అయి వడ్డీలు విపరీతంగా పెరుగుతున్నాయని పలుమార్లు అధికారులు తెలియజేసిన గాని వార్డెన్లు సమస్య పరిష్కరించడం లేదని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లా కేంద్రంలోని ఎస్సి విద్యార్థులకు కళాశాల కళాశాల హాస్టల్ మంజూరు చేయాలని గతంలో దీక్షలు పలుమార్లు మంత్రి సీతక్క దృష్టికి తీసుక పోయిన గాని విద్యార్థుల సమస్య ఇప్పటివరకు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేక తీవ్రమైన ఇబ్బంది పడే పరిస్థితి కనపడుతుంది ఫ్యాన్లు, బాత్రూంలు మరుగుదొడ్లు, వర్షానికి ప్రభుత్వ పాఠశాల కొన్ని గదులలో షమ్మ దిగే పరిస్థితి కనపడుతుంది దాంతోపాటు కలిపాక ప్రభుత్వ పాఠశాలలో ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసిన గాని ఆ పాఠశాలలో సుమారుగా 50 మంది విద్యార్థులు ఉంటారు ఇప్పటివరకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో చుట్టుపక్కల ఐదు మండలాలు ఉంటాయి వాజేడు ,వెంకటాపురం , కన్నాయిగూడెం ,మంగపేట ఏటూర్ నాగారం డిగ్రీ ఐటిఐ జూనియర్ కళాశాలకు ఆ మండలాలలో వేలాది మంది




చదువుకోటానికి విద్యార్థులు వస్తుంటారు ఆ విద్యార్థులకు ఎస్సీ బీసీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ లేక చదువులు మార్గమ విద్యలు ఆగిపోతున్నాయి అన్నారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కళాశాల పాఠశాల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో ఇంకా ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్, కోగిల బాలు, జిల్లా సహాయ కార్యదర్శి మోరే లక్ష్మణ్, స్వామి , ధనుష్ ములుగు మండల కార్యదర్శి దీకొండ భరత్, నాయకులు సాయి చరణ్, అరుణ్, అరుణ్, రాజ్ కుమార్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు

# క్యారం బోర్డ్ పోటీలు ప్రారంభించిన శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):మంగళవారం రోజున ములుగు జిల్లా మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామంలో వినాయక నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా కొత్త మల్లూరు గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారం బోర్డ్ పోటీలను మొదటి స్ట్రైక్ చేసి ప్రారంభించిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిస నాగ రమేష్ ఈ సందర్భంగా బాడిషా నాగరమేష్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలి ఇటువంటి కల్చరర్ ఆటలను ఆడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇప్పటి సమాజానికి యువత మార్గదర్శకులు కావాలని అందరికీ పనికి వచ్చే మంచి మంచి ప్రోగ్రామ్స్ చేయాలని వాటికి కావలసిన ఏ సహాయ నైనా నేను మీకు అందిస్తానని నాగ రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి , కొత్త మల్లూరు బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మునిగల సాంబుల్ మండల నాయకులు కర్రి శ్రీను, బట్ట నరసింహారావు, గుండారపు పూర్ణయ్య, కొత్త మల్లూరు గ్రామ వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ గ్రామ యువత పాల్గొన్నారు

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



బిట్రగుంట, (శుభోదయం న్యూస్) :
బోగోలు మేజర్ పంచాయితీ కూడలిలోని అంబేద్కర్ విగ్రహంవద్ద మంగళవారం జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగపట్లసురేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఉపముఖ్యమంత్రి, జనసేన రాష్ట్ర అధ్యక్షుడు కొణిదలపవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాబోవుకాలంలో పవన్ కళ్యాణ్ మరిన్నిఉన్నతపదవులుఅలంకరించిమరిన్ని విస్తృతసేవలు రాష్ట్రప్రజలకుఅందించాలని పలువురువక్తలు ఆశాభావంవ్యక్తంచేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టడంతోపాటు ముంగమూరు క్రాస్ రోడ్డు వద్దగల ఆదరణకేంద్రంలోనిరోగులకు భోజనంప్యాకెట్లు పంపిణీచేశారు. పైకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల కన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు, భారతీయజనతాపార్టీ జిల్లా కమిటీసభ్యుడు నూకసాని శ్రీనివాసులు, జనసేన నాయకులు కుమారిప్రకాష్, మత్స్యకారవిభాగం నాయకుడు రవి, వెంకటేష్, మునుస్వామి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కప్పరాళ్లతిప్పలో ఉచిత మెగా వైద్య శిబిరం

బిట్రగుంట (శుభోదయం న్యూస్) : బోగోలు మేజర్ పంచాయితీ పరిధిలోని కప్పరాళ్ళతిప్ప దిసెంటినరీతెలుగుబాప్టిస్ట్ చర్చ్ ఆడిటోరియంలో కావలి ఆనంద్ వైద్యశాలవారిసౌజన్యంతో మంగళవారం ఉచితమెగావైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరంలోఆనంద్ వైద్యశాలవైద్యులు డాక్టర్ రాజశేఖర్(జనరల్ మెడిసిన్) డాక్టర్ దేవకి (గైనకాలజిస్ట్) రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలునిర్వహించి, మందులు పంపిణీచేశారు. పై కార్యక్రమంలో వైద్యశాల పి.ఆర్వో రవివర్మ, గిరిజనసంఘాలజేఏసీ రాష్ట్రనాయకుడు సముద్రాల దావీదు, చర్చిఫాదర్ డాక్టర్ పౌలయ్య, గ్రామ పెద్దలు ఆకులడేవిడ్ పాల్, మేకలసాల్మన్ రాజు, గొడ్డేటి బాబు తదితరులుపాల్గొన్నారు.



# బోగోలులోఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



బిట్రగుంట, శుభోదయం న్యూస్: బోగోలు మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం దివంగతనేత, మాజీముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వవర్ధంతినిమంగళవారం ఆపార్టీమండలకన్వీనర్ మద్దిబోయినవీరరఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారుమాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రతిపేదవాని గుండెలోఆయన చెరగనిముద్ర వేశారన్నారు. ఆయనపై చూపిన ప్రేమాభిమానాలు ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డిపైచూపి తిరిగిముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరంఉందన్నారు. పైకార్యక్రమంలో యువతనాయకుడు మేకలశ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు సుందరరాజు, మల్లిమోహన్ రావు, సీనియర్ నాయకులు పర్రిఅంకులయ్య, కొత్తపల్లిసుబ్బారెడ్డి,రమణయ్య, తదితరులుపాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న ప్రత్తి, వరి పొలాలను సందర్శించి ఏవో ప్రేమ్ కుమార్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) :
అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను సర్వే చేసిన వ్యవసాయ అధికారులు బెల్లంపల్లి మండలం లో గత వారం రోజులుగా గా కురుస్తున్న అధిక వర్షాలకు దెబ్బతిన్న ప్రత్తి, వరి పొలాలను సందర్శించి నష్టాషాతాన్ని అంచనా వేసిన వ్యవసాయ అధికారులు. చాకెపల్లి, చంద్రవెల్లి గ్రామాలలో అగ్రికల్చర్ అధికారి ప్రేమ్ కుమార్,(ఏ ఈ ఓ) తిరుపతి సర్వే చెయ్యగా అకెనపల్లి, పాతబెల్లంపల్లి లలో(ఏ ఈ ఓ) శ్రీనివాస్ సర్వే చేశారు. నష్టం షాతాన్ని అంచనా వేసి నష్ట పోయిన నిజమైన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామని, ఇంకా ఎవరికైనా పంట నష్టం జరిగి సర్వే చేయించు కోనట్లయితే వెంటనే సంబంధిత (ఏ ఈ ఓ) ను గాని, ఏవో గాని ఫోన్ లో సంప్రదించి వివరాలు తెలపాలని వ్యవసాయా అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ తెలపాలన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలరైతులను కలిసిన..... కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి జి.వివేక్,జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా (శుభోదయం న్యూస్):
కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన పంట పొలాలు దెబ్బతిన్న రైతులను కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి జి. వివేక్ ప్రత్యక్షంగా పరామర్శించారు.
వర్షానికి సైతం లెక్కచేయకుండా, వర్షంలో తడుస్తూ పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను శ్రద్ధగ తెలుసుకొని బాధను పంచుకున్నారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నష్టపోయిన ప్రతి ఎకరా పంటను పరిశీలించారు.
పంట నష్టాలపై తక్షణ నివేదిక సిద్ధం చేసి, రైతులకు సహాయం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.పరిహారం విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన సహాయం అందిస్తామని స్పష్టం చేశారు.రైతుల జీవనోపాధి కాపాడేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు కష్టకాలంలో అండగా ఉంటాయని గుర్తుచేశారు.ప్రభుత్వం రైతుల పక్షాన ఎప్పటికీ నిలుస్తుందని మంత్రిపునరుద్ఘాటించారు.అన్నారం రైతుల పంట నష్టంపై తక్షణ చర్యలుతీసుకుంటానని మంత్రి వివేక్ వెంకటస్వామి రైతులకు భరోసా ఇచ్చారు



# వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం

లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రంలోని తిరుమనశాస్త్రి కోట సమాధి వద్ద గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి, లింగసముద్రం మండల ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,వైఎస్ఆర్సిపి జిల్లా ట్రెజరీ సెక్రటరీ నెంబరు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం టి యు సి అధ్యక్షులు మట్లే వేణు, తిమ్మారెడ్డి పాలెం ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, ఎర్ర రెడ్డి పాలెం సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున, మాలకొండరాయపాలెం సర్పంచ్ ఒంటెల శ్రీనివాసులు, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్, అన్ని బోయినపల్లి సత్యం ఏదోటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ రంగా ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచి చీమల శ్రీను, మాచేపల్లి మాల్యాద్రి, మండల యువజన నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కొండ్రెడ్డి మాల్యాద్రి రెడ్డి మట్లే మాల్యాద్రి గారపాటి మహేంద్ర బేర్ వెంకటేశ్వర్లు పల్లాల రామ్మూర్తి రెడ్డి పంగ రామకృష్ణ మైల కేశవరావు చట్ల ఆనందరావు కొల్వ పల్లి శ్రీకాంత్ సూరం కొండారెడ్డి గుర్రం రామారావు కిలారి సంతోష్ పూరిమెట్ల శ్రీను మాటూరి సురేష సింగారెడ్డి మాల్యాద్రినలబోలు మాల్యాద్రి వెన్నపూస కొండారెడ్డి దండిబోయిన నాగేశ్వరరావు షేక్ రసూల్ ఫయాజ్ సయ్యద్ షరీఫ్ కృష్ణ కన్నె రాజారావు మల్లీ పోయిన వెంకటేశ్వర్లు ఒట్టిగుంట వెంకటేశ్వర్లు బొల్లినేని మల్లికార్జున ఎల్లావుల మాధవ గొర్రెపాటి చెంచురామయ్య రావూరి శ్రీను ప్రసాదు కనకం తిరుపతయ్య కిలారి సురేంద్ర తోపూరు సురేష్ బోసిరాజు బ్రహ్మయ్య చిన్న అంజయ్య అంజిబాబు సింగం రెడ్డి మాల్యాద్రి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగినది కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి, లింగసముద్రం మండల ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,వైఎస్ఆర్సిపి జిల్లా ట్రెజరీ సెక్రటరీ నెంబరు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం టి యు సి అధ్యక్షులు మట్లే వేణు, తిమ్మారెడ్డి పాలెం ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, ఎర్ర రెడ్డి పాలెం సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున, మాలకొండరాయపాలెం సర్పంచ్ ఒంటెల శ్రీనివాసులు, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్, అన్ని బోయినపల్లి సత్యం ఏదోటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ రంగా ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచి చీమల శ్రీను, మాచేపల్లి మాల్యాద్రి, మండల యువజన నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు కొండ్రెడ్డి మాల్యాద్రి రెడ్డి మట్లే



మాల్యాద్రి గారపాటి మహేంద్ర బేర్ వెంకటేశ్వర్లు పల్లాల రామ్మూర్తి రెడ్డి పంగ రామకృష్ణ మైల కేశవరావు చట్ల ఆనందరావు కొల్వ పల్లి శ్రీకాంత్ సూరం కొండారెడ్డి గుర్రం రామారావు కిలారి సంతోష్ పూరిమెట్ల శ్రీను మాటూరి సురేష సింగారెడ్డి మాల్యాద్రినలబోలు మాల్యాద్రి వెన్నపూస కొండారెడ్డి దండిబోయిన నాగేశ్వరరావు షేక్ రసూల్ ఫయాజ్ సయ్యద్ షరీఫ్ కృష్ణ కన్నె రాజారావు మల్లీ పోయిన వెంకటేశ్వర్లు ఒట్టిగుంట వెంకటేశ్వర్లు బొల్లినేని మల్లికార్జున ఎల్లావుల మాధవ గొర్రెపాటి చెంచురామయ్య రావూరి శ్రీను ప్రసాదు కనకం తిరుపతయ్య కిలారి సురేంద్ర తోపూరు సురేష్ బోసిరాజు బ్రహ్మయ్య చిన్న అంజయ్య అంజిబాబు సింగం రెడ్డి మాల్యాద్రి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయడం జరిగినది.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



లింగసముద్రం, మండలం రిపోర్టర్ – కె సురేష్ (శుభోదయం న్యూస్):జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్బంగా లింగసముద్రం మండలం వడ్డీపాలెం గ్రామమలో జరుగుతున్న రామాలయం నిర్మాణానికి అంగులూరి నరసింహారావు గారు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా, 25000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జనసేనపార్టీ గ్రామ అధ్యక్షులు బింకం నాగేంద్ర, నాగేశ్వరరావు సుబ్బారావు కిరణ్ నాయుడు రతయ్య వెంగయ్య నాగరాజు పలువురు జనసై నికులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో ఘనంగా వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు

అనంతగిరి, రిపోర్టర్ చాగంటి గోపి (శుభోదయం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్ణనంది అవార్డు గ్రహీత డా.ముత్తినేని కోటేశ్వరరావు ఆద్వర్యంలో పార్టీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డా.ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ముందుకు నడిపించిన మహానేత వైఎస్ఆర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీకి వైఎస్ఆర్ చేసిన సేవలు మరువలేనివి గుర్తుచేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్యశ్రీ ,108 ,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ నవ్వులో స్వచ్ఛత,పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు.మాట తప్పని,మడమ తిప్పని

గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.అంతటి మహానేతను

ల్పోయి 16 ఏళ్లు గడిచిపోయాయని,అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హదయాల్లో చెరిగిపోలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దేవపంగు కృష్ణా,అనంతగిరి సొసైటీ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ,నాయకులు ముత్తినేని కోటేశ్వరరావు,శ్రీను,గోవి,ప్రభాకర్,కేత లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



# పశువుల కొట్టాల చెక్కుల పంపిణీ



అనంతగిరి, రిపోర్టర్ చాగంటి గోపి (శుభోదయం న్యూస్): మండల ఫరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పశువుల కొట్టాలునిర్మించుకొన్న లబ్దిదారులకు మంజూరైన చెక్కులను గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య ఈ రోజున పంపిణీ చేశారు ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు పశువుల కొట్టాలు మరియుమేకలు గొర్రెలకు కూడా షెడ్లకు అవకాశం ఉన్నందున మరియు నాడెపు కంపోస్టు పిట్ మరియు అజోలా వంటి వాటిని ఈ పథకంలో గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నందిగామ శ్రీనివాస్ మాజీ6వ వార్డు సభ్యురాలు కొల్లు స్వప్న మేట్ల సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

### -మున్సిపల్ మాజీ చైర్మన్లు బి.ఎస్.కేశవ్, బండల పద్మవతి వెంకట్రాములు



గద్వాల్, శుభోదయం ప్రతినిధి రమేష్ :
గద్వాల పట్టణంలోని మద్రాసు పేట్ యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని 7వ రోజు విజయ శ్రీ ట్రేడర్స్ యజమాని కొండపల్లి శ్రీమతి పద్మావతి వెంకటనారాయణ సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో లిమున్సిపల్ మాజీ చైర్మన్ లు బి.ఎస్.కేశవ్..మరియు బండల పద్మవతి వెంకట్రాములు,మాజీ కౌన్సిలర్లు తుమ్మల నర్సింహులు,బండల పాండు హాజరై విఘ్నేశ్వరుని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు,వారిని నిర్వాహక కమీటీ సభ్యులు సన్మానించి మెమొంటోలు బహుకరించారు,అనంతరం అన్నదాతతో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రి గణనాథుని ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమని,అన్నదాత పద్మవతి వెంకటనారాయణ మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నామన్నారు..ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కళ్యాణ్,మాజీ కౌన్సిలర్ కొటేష్,దౌదర్ పల్లి గోపాల్ వర్మ,ధరూర్ రవి,మద్రాసు పేట్ యూత్ సభ్యులు, మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘన నివాళులు



రామగుండం మండలం, రిపోర్టర్ –(శుభోదయం న్యూస్): రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఖని ప్రధాన చౌరస్తాలో వైస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మదరబోయిన రవికుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మెంటం ఉదయ్ రాజ్ మాట్లాడుతూ యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా ప్రతి వ్యక్తి అభిమానించే ప్రజా నాయకుడు వైస్సార్ గారు అని అన్నారు.2003 సంవత్సరం లో సుమారు 1400 కిలో మీటర్ల పాదయాత్ర చేసి నేరుగా ప్రజలకు చేరువ అయి క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని,ముఖ్యంగా రైతుల గోసను , విద్యార్థుల కళలను మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను, వైద్యానికి సంబంధించి కష్టాలను అడిగి తెలుసుకొని ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో మలుపు తీసుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.అధికారం లోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటు అందించి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలిచిన ఘనత వైస్సార్ అని కొనియాడారు. ప్రతి పేద కుటుంబం యొక్క భవిష్యత్తు మారాలంటే చదువు తోనే సాధ్యం అని పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ , వైద్య విద్యలో రాణించేలా ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశ పెట్టిన ఘనత వైస్సార్ అని కొనియాడారు.మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగడానికి స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత వైస్సార్ గారిది అని గుర్తుచేశారు. జల యజ్ఞం పేరుతో రాష్ట్రానికి సాగు మరియు త్రాగు నీటి కొరత లేకుండా ముందుకు సాగిన చరిత్ర మన వై ఎస్ ఆర్ గారిది అని చెప్పారు.నాడు వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ఈ రోజుకి కూడా ఎవరు మరవలేనిది అనే నిజాన్ని మనందరం గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనమీద ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు పిడిఎస్ గంజిపేట్ రాజు



గద్వాల్, శుభోదయం ప్రతినిధి – రమేష్ :
గద్వాల పట్టణ కేంద్రంలోని 8వ వార్డ్,నాయబ్రాహ్మణ కాలనీ నందు 8వ వార్డ్ ఎన్ బీ సీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజా కార్యక్రమం నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించిన బి ఆర్ఎస్ యువ నాయకులు పిడి ఎస్ యు గంజీపేట్ రాజు.అనంతరం 8వ వార్డ్ యూత్ సభ్యులు పిడి ఎస్ యు గంజిపేట్ రాజుకి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా పిడిఎస్ గంజిపేట్ రాజు మాట్లాడుతూ మతాలకతీతంగా పండుగ వాతావరణంలో జరుపుకునే పండుగలలో వినాయక చవితి పండుగని, ఈ పండుగ ఐక్యత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు సుఖశాంతులను అందించాలని విఘ్నేశ్వరుని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం నాగేంద్రబాబు,రఘు,దర్శలి,విజయ్,గోవర్ధన్,హరీష్,చాంద్,తిరుమల్,రాజు,వెంకటేష్,మన్యం, మల్లికార్జున్ 8వార్డ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుని నిమజ్జనం చేసిన ఆర్యనగర్ యువకులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిపోర్టర్ జి నరహరి (శుభోదయం న్యూస్):
లాలపేట పరిధిలోని ఆర్యనగర్ యువకులు వినాయక చవితి నవరాత్రులు సందర్బంగా వినాయక విగ్రహాలకు ఐదురోజులు భక్తి శ్రద్దలతో పూజించి ఘనంగా అంగరంగ వైభవంగా మేళతాలలతో ఊరేగించి వినాయకులను హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బాండ్) నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం లో అభినవ్ సన్నీ సందీప్ సోహిత్ బన్నీ సతీష్ వినయ్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ పరిపాలన చరిత్ర మరచిపొద్దు...

### -టిపిసిసి మెంబర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్




గద్వాల్, శుభోదయం ప్రతినిధి – రమేష్ :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మహనీయునికీ విగ్రహాన్నికి టిపిసిసి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసమే బతికినవాడు.. ప్రగతి కోసమే జీవించిన నాయకుడు.. చరిత్ర మర్చిపోలేని పేరు.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలచిపోయిన పేరు వైయస్ఆర్ అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు ఎల్లప్ప,భాస్కర్ యాదవ్,సురేష్,పులిపాటి వెంకటేష్,ధరూర్ రవి,ఖలీం,మాల శ్రీనివాసులు,మ్యడం రామకృష్ణ, కృష్ణయ్య గౌడ్, తిమోతి,తూం కృష్ణయ్య గౌడ్,రాము యాదవ్,కౌసర్ బేగ్,నాగరాజు,కీఫాయిత్,కుమ్మరి నారాయణ, మేస్త్రీ కృష్ణ తదితరులు ఉన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్ర వైఫల్యాలపై ధర్నాలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 2 ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ చౌరస్తా లో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేడు ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి భారీ ధర్నా నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి తో కలిసి ఆసిఫాబాద్ బి.ఆర్.ఎస్ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు.

ధర్నా లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతోందని,గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అద్భుతంగా పనిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పుడు పలచటి పునాదులతో కూడిన ప్రాజెక్టుగా చిత్రీకరించడం వెనుక దుర్బుద్ధి ఉందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయాలకు వాడుకుని తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు ఓటుకు,నోటు కేసులో దొరికిన దొంగ కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాసక్షానందం పండుతున్న రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కూడా హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ఇస్తా అంటే అడ్డగోలుగా మంత్రులు పదే పదే అడ్డు రావడం ఇచ్చిన హామీలు పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తూ, అభివృద్ధి, రాష్ట్ర ప్రయోజనాలకోసం దృష్టి పెట్టకుండా రాహుల్ గాంధీ డబ్బు మూటలు పంపుతూ తెలంగాణ ప్రజలను పిడుస్తున్న మీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాళేశ్వరం ప్రాజెక్టు పై మీకు అహగాహన ఉన్నదా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని పేర్లు మారిస్తే సరిపోదు.మీకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తారని ప్రజా పాలన కాదు రాక్షస పాలననడుస్తుంది ఎమ్మెల్యే ఆరోపించారు మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి లేదు రేవంత్ రెడ్డి అడిస్తున్న డ్రామా అందుకే నేను అసెంబ్లీ కి రాలేదు అని స్పష్టంగా చెప్పాడు ని పార్టీ నేతలే నిన్ను నమ్మట్లేదు ఇకనైనా బుద్ధి తెచ్చుకో ఎలాంటి మచ్చలేని మా నాయకుడు కెసిఆర్ పై అబద్దాలు సృష్టిస్తు ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేస్తున్నావు కబడ్డార్ రేవంత్ రెడ్డి హైకోర్టు కూడా కెసిఆర్ పై ఎలాంటి విచారణ చెయ్యద్దు అని తీర్పు వచ్చింది ఈ తీర్పు మీ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిది కొమురం భీం వట్టివాగు ఆడా ప్రాజెక్టు లు కుంగి డ్యామేజ్ అయ్యాయి కవర్లతో కప్పి కవర్ చేస్తున్నారు మేము ఎవరి పై కేసు పెట్టాలి రేవంత్ చంద్రబాబు కు, చంద్రబాబు మోడీ మెప్పు కోసం పాకులడుతూ బనకచర్ల కోసం కోసం ఆడుతున్న డ్రామాలు బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని, కాళేశ్వరం కుట్ర పై కాంగ్రెస్ విషం చిమ్ముతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలను ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. నిరసన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోదావరిఖనిలోని హనుమాన్ నగర్ ప్రధాన రహదారి మధ్యలో ఏర్పడ్డ గుంతను పూడ్చాలని డిమాండ్

### -భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): గోదావరిఖని లోని హనుమాన్ నగర్ గల ప్రధాన రహదారి అయినటు వంటి రోడ్డులో పెద్ద గుంత ఏర్పడింది. అది చాలా ప్రమాదకరంగా ఉంది మరియు ఈనెల 5వ తారీఖు జరగబోయే నిమజ్జనం కి వెళ్లే గణనాధుల ప్రధాన రహదారి ఇదే దారి మీదుగా వినాయకులు నిమజ్జనానికి వెళ్లడం జరుగుతుంది. కాబట్టి స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సింగరేణి యాజమాన్యం దీనిపై త్వరగా స్పందించి యుద్ధ ప్రాతిపాదికంగా ఈ గుంత పూడిక జరిపించాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ దామోదర్ భారతీయ జనతా పార్టీ నాయకులు బంగారు సునీల్ మరియు స్థానికులు బబ్బి సురేష్, ముకేశ్,నీలపు శ్రీనివాస్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### -రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్



రామగుండం మండలం, రిపోర్టర్ –(శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమ మహా నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు బి.ఆర్.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ గారు కల్వకుంట్ల కవిత ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పెర్కొన్నారు. కొద్దిరోజులుగా కవిత చేసే ప్రకటనల వలన పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, అని 60 లక్షల మంది గులాబీ సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉద్యమకారులు ఉన్న సైన్యమని తెలిపారు.

కేసీఆర్ గతంలోనే తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారని, కన్నకూతురు కంటే కూడా కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం తెలిపారు. బీ ఆర్ ఎస్ పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైందని ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు. ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్. కెసిఆర్ తీసుకున్నా చరిత్రాత్మక నిర్ణయం ను బీఆర్ఎస్ జిల్లా నాయకులము కార్యకర్తలము. ఉద్యమకారులము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామన్నారు

## గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సిద్ధి వినాయక సంఘం వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో అరిటాకు విస్తరిలో అన్నప్రసాదం వడ్డించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గత 24 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, తులసీదాస్, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీ సిద్ధివినాయకుని ఆశీస్సులతో ప్రతి సంవత్సరం కొనసాగుతున్న అన్నప్రసాద కార్యక్రమం స్ఫూర్తిదాయకం. ఈ కార్యక్రమం సమాజంలో సాంప్రదాయాలు, ఆధ్యాత్మికత, సేవా భావాలను నిలబెట్టే దిశగా దోహదం చేస్తోంది. గ్రామ పెద్దలు మండలి భాషయ్య, దేవేందర్రెడ్డి, సత్యనారాయణ ,వాసుదేవ రెడ్డి, మోహన్ రెడ్డి, ఆంజనేయులు,సంఘం సభ్యులు సూర్యనారాయణ, మహేష్ కుమార్, నర్సింలు,రాము, లక్ష్మణ్, కంది శ్రీను, రాము, చంటి,కృష్ణ, నరేష్, రవీందర్, నవీన్ సాగర్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు






## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

### -సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ కనబరచాలని,ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సామర్థ్యం కలిగి ఉన్నారని పేర్కొంటూ,వారికి కావలసిన సదుపాయాలను అందించేందుకు సిజిఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, తుపాకుల రాజు, ఏ. కృష్ణ,గోపాల్, చక్రపాణి, వెంకట్ రెడ్డి, గణేష్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, రాజు ,మహేష్, చంద్రశేఖర్, దాసు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీడు భూములను ఆక్రమించిన అక్రమదారులు పట్టించుకోని అధికారులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండలం బోట్ల గూడూరు గ్రామపంచాయతీ లోనిరజాసాహెబ్ పేట గ్రామం సంబందించిన ఆడుసుమల్లి కవిత ఆడుసుమల్లి తిరుపతయ్య ఆడుసుమల్లి వెంకటేశ్వర్లు అను వారు అక్రమ పద్ధతి లో పశువులు తిరిగే భూమిలో అక్రమ పద్ధతి లో ఆన్లైన్ చేపించి అధికారులు చెప్పిన పట్టించు కోకుండా గ్రామస్థులు ను భయభ్రాంతులు చేస్తున్నారు అదేమి అని అడిగిన వారిని బెదిరిస్తూ వీఆర్వో శ్రీను అండ చూసుకొని గ్రామం లో నివసించే వారిని మా పొలం జోలికి వస్తే మీ వరీగాడ్డి వాములు బ్యార్నెలు మీ ఊరే లేకుండ చేస్తామని బెదిరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల రమేష్,యరగొర్ల రమేష్, యరగొర్ల నరసింహలు, పోలిబోయిన నరసింహ రావు, యరగొర్ల మల్లికార్జున, తోలుసూరి బసవయ్య, యరగొర్ల మాల్యాద్రి, తెలజాల సూర్యనారయణ, నేతి కొండయ్య, తోలుసూరి మహేష్, గవ్వలపల్లి మహేష్, తోలుసూరి మాల్యాద్రి, చల్లగొలుసు లక్ష్మయ్య, తోలుసూరి రమేష్, రజాసాహెబ్ పేట గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## దుస్తులు పంపిణీ చేసిన ఎంఈఓ కోటిరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు 50 మంది ఆడపిల్లలకు తన సొంత నిధులతో రెండు జతలు బట్టలు మరియు బూట్లు ఎంఈఓ కోటిరెడ్డి పంపిణీ చేశారు ఆయనకు పిల్లలు మరియు టీచర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ చైర్మన్ గుత్తి కొండలరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి ఘన నివాళులు అర్పించిన మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్

జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దివంగత మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమప్రాధాత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ. మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూపేదల సంక్షేమ పథకాల పితామహుడు, రైతు భాంధువుడు, అపర భగీరథుడు, ఆరోగ్యశ్రీ ప్రధాత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజల గుండెల్లో చిరుస్థాయిగా నిలిచిపోయే గొప్ప నాయకుడు వైయస్సార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడు కార్యకర్తల గుండె ధైర్యం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన పార్టీ నాయకులు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## టీపిసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక 36వ డివిజన్ గాంధీనగర్ %వీణంఔూ% అనాధ ఆశ్రమంలో వారి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఈ కార్యక్రమానికి కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆశ్రమంలోని అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర లీగల్ సెల్ విభాగానికి పొన్నం అశోక్ గౌడ్ చేసినటు వంటి సేవలను గుర్తు చేస్తూ, రాబోయే కాలంలో వారు మరిన్ని పదవులను అధిరోహించి, వారికి ఆ దేవుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు మన స్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ఏజీపీ ముష్కే రవికుమార్ , సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఉమర్, పాత అశోక్, కాదాసి శేఖర్, తాజుద్దీన్ బాబా, గొట్టే నరేష్, 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల రంజిత్, డివిజన్ అధ్యక్షులు వంశీ , రిపోర్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కాలేశ్వరం రక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరసన

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): కాలేశ్వరం ప్రాజెక్టును ఎండకట్టడాన్ని కుట్ర తో సి.బి.ఐకి అప్పగించడాన్ని ఖండిస్తూ, కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అని, దాన్ని సి.బి.ఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును మూసివేయడానికి కాంగ్రెస్%–%బీజేపీలు కలిసి చేస్తున్న కుట్రలో భాగమని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఇతర రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్%–%బీజేపీ కలసి చేస్తున్న ఈ నాటకం తెలంగాణ ప్రజలకు అర్థమైందని, ప్రజలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఈ కుట్రలను ఎదుర్కొంటుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. ఇది పీసీ గోష్ కమిషన్ రిపోర్ట్ కాదు.. పీసీసీ కమిషన్ రిపోర్ట్ మాత్రమే అని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, అమీన్పూర్,తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్లు,బి.ఆర్.ఎస్.వి నాయకులు,మహిళా నాయకరాలు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.





# రామాయంపేటలో వరదల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు సరుకులు అందజేత

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 2:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల నష్టపోయిన 150 మంది బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ మరియు స్నేహబంధు అండగా నిలిచింది.నిత్యవసర వస్తువులు కోల్పోయిన వారికి రామాయంపేట పోలీసులు క్లబ్ సభ్యులు నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ గవర్నర్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ సేవ సంస్థ 250 దేశాలలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందన్నారు.రామాయంపేట స్నేహబంధు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు.రామాయంపేటలో కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన నిరాశయులుగా ఉన్న బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశామన్నారు.ఇకముందు కూడా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ సందర్భంగా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీలో ఇటీవల వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా పోలీస్ శాఖ వారు ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలను గుర్తించి వారికి సహకరించడం జరిగిందన్నారు.మానవ సేవయే మాధవ సేవగా గుర్తించి లయన్స్ క్లబ్, స్నేహ బంధు సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ అమర్‌నాథ్ రావు,అధ్యక్షుడు,వి.దామోదర్ రావు,కార్యదర్శి దీప్‌చంద్,ట్రెజరీ బి.బాలరాజు,బి.గురువయ్య, ఎం.బాలరాజు,శ్రీనివాసరావు,శ్రీనివాస్ గుప్తా,జి.కృష్ణమూర్తి,వి.సతీష్‌రావు,ఎస్సై బాలరాజ్,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం



శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్ ): పట్టణంలోని కొండమిట్టలో వినాయక చవితి పర్వదినాల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉత్తరాజి శరవణ కుమార్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని మహా హోమం నిర్వహించారు, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి,దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు తదితరులు హోమంలో పాల్గొన్నారు, విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్నా రాయల్, కంటా ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, జీవీకే రెడ్డి, పెరుమాళ్ చౌదరి,బాల గౌడ్,బాలు,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాట్రియాలలో బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 2:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన కట్ట శ్రావణ్ కుమార్ అనారోగ్య కారణంగా గత నాలుగు నెలల నుండి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న తెల్లవారుజామున 1 గంటలకు మృతి చెందాడు.గతంలో శ్రావణ్ తండ్రి మరణించాడు.తల్లి నర్సవ్వ తమ్ముడు శివ ఉన్నారు.హాస్పటల్లో ఉన్న నాలుగు నెలలు తల్లి చాలా ఇబ్బందులు పడి ఎన్నో అప్పులు చేసినా ఫలితం లేకపోయింది.ప్రస్తుతం వారు ఉన్న ఇబ్బందికర పరిస్థితి తెలిసి మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్మరి రమేష్ చారి ఆ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతుగా సొంతంగా 50 కిలోల బియ్యం అందజేశారు.వారి కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో కట్ట చంద్రం,కిష్టయ్య,గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొల్ల నరేష్, నవీన్,రాజు,విజయ్, నరేష్,నిఖిల్,కమల్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు పట్టణంలో సీఎంఆర్ మాల్ లో తనిఖీలు నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు. తనిఖీలో భాగంగా పలుసార్లు వినియోగించిన వంట నూనె గుర్తించిన అధికారులు.పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు..తనిఖీలలో పాల్గొన్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె.వెంకట రత్నం, ఫుడ్ సేఫ్టీ అధికారీ రామరాజు.






# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం - జన్మదిన వేడుకలు

పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్):
కుక్కునూరులో ఘనంగా జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ నిరంతర కృషి చేస్తున్నారని, త్యాగస్ఫూర్తి యువతకు ఆయన ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం కుకునూరు లో భారీ ర్యాలీతో వీధి వీధి తిరుగుతూ పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మునిశెట్టి యుగంధర్, టిడిపి అధ్యక్షులు మునిశెట్టి నాగు, బీజేపీ మండల అధ్యక్షులు తూము వెంకన్న ,కూటమి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్):
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి ముఖ్య అతిథులుగా విచ్చేశారు .ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఆనాడు పాదయాత్ర చేసి ప్రజల యొక్క అవసరాలు కష్టాలు స్వయంగా తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి వెంటనే రైతులకు ఉచిత విద్యుత్తు అదే విధంగా వైద్య ఖర్చును భరించలేని పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పిల్లలందరూ కూడా ఉన్నత విద్యలు చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ ప్రవేశపెట్టి ఈనాడు ఎంతో మంది విద్యార్థులు మంచి ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే అది రాజన్న ముందుచూపు అని ఆయన చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ , 108 వాహనాలను ప్రవేశపెట్టి పేద వారందరికీకూడా ఉచితంగా హాస్పటల్ కు చేరవేసే సదుపాయం చేపట్టారని కొనియాడారు. కేంద్రం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అండతో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలపాలిటీ పెన్నిధిగా ఉంటుందని రాజశేఖర్ రెడ్డి ఆశయసాధనలో భాగంగా కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ సమీర్, బహదూర్ పేట కరీముల్లా, సయ్యద్ జిలాని భాష, సూర్య యాదవ్, ఆర్ సి పి జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ప్రముఖ సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన హీరో జన్మదిన వేడుకల్లో బాణసంచా కాల్చి కేకు కట్ చేసి తునిపించుకొని పనన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో అభిమానులు బొగడమీధి సాయి,కార్క రాజు,అవారి ప్రవీణ్ అభిమానులు పాల్గొన్నారు

# టీయూడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 2:- మెదక్ జిల్లా నిజాంపేట మండల టియుడబ్ల్యూజే ఐజేయు నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు ఎన్నుకున్నారు.నిజాంపేట మండల టియుడబ్ల్యూజే ఐజేయు నూతన అధ్యక్షునిగా ఎండి.అజ్గర్ ను ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చంద్రకాంత్,క్యాషియర్ సిద్ధరాములు,సహాయ కార్యదర్శులు కురుమ బాలరాజు,ఊడెపు శ్రీకాంత్, సలహాదారులుగా బైరవరెడ్డి,రమేష్, భరత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలంలో మండలం ఏర్పడినప్పటి నుండి జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయలేదని ఇండ్ల విషయమై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.



# మార్కండేయ మందిరంలో నేడు కుంకుమార్చన అన్న వితరణ కార్యక్రమం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 2:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గత ఏడు రోజులుగా అంగరంగ వైభవంగా వినాయకుడికి ప్రతిరోజు పూజలు చేయడం జరుగుతుంది.అందులో భాగంగా మంగళవారం ఏధావిధిగా పూజలు జరిపారు.నేటి బుధవారం రోజున మార్కండేయ మందిరంలో కుంకుమార్చన అన్నప్రసాద కార్యక్రమం కలదు.కావున ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు అధ్యక్షులు మద్దేల రమేష్.మల్ల సుధాకర్.ఎన్.వి మోహన్ బల రాజయ్య బల్ల యాదగిరి మద్దేల సత్యం గజం యాదగిరి కర్రె నరేందర్ సామల రవి బల్ల పెంటయ్య రాము రామాంజనేయులు గద్దె మోహన్ గద్ద గోపి తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం చిలుక వాహనంపై ఊరేగిన గణనాథుడు

పూతలపట్టు
కాణిపాకం వార్షిక బ్రహ్మోత్సవాల్లోభాగంగాఈరోజు ఆరవ రోజు సోమవారం చిలుక వాహన సేవ సందర్భంగా స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా చిలుక వాహనంపై గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ చిలుక వాహనం ఉభయదారులు కాణిపాకం ఆర్యవైశ్యులు. సంత పల్లె మారేడుపల్లె. ముదుగోళం. చిత్తూరు శాలివాహన వంశస్థులు ఉభయదారులకు వ్యవహరించారు.

# కాణిపాకం రథంపై గొడుగులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అధికారులు

కాణిపాకం కాణిపాకం స్వామివారివార్షికబ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 3వ తేదీ బుధవారంరథోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం రథ కలిసం, రథసారథి రథం గొడుగుకు, ప్రత్యేక పూజలు చేసి రథం మీద ప్రతిష్టించ జరిగినది,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ గారు, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# కనులవిందుగా సాగిన మండల కేంద్రంలోని బందిలి వీధి విఘ్నేశ్వరుడు నిమజ్జనోత్సవం



రామసముద్రం
రామసముద్రం మండల కేంద్రంలోని బందిలి వీధి మరియు పలు గ్రామాలలో శు సోమవారం అంగరంగ వైభవంగా వినాయకుని నిమజ్జనం జరిగింది. యువకులు ఎంతో సంతోషంగా రంగులు చళ్ళుకొని విఘ్నేశ్వర్లను ఊరేగింపు చేశారు. అంబేద్కర్ సర్కిల్ నందు బాణా సంచాలు కాల్చి బళ్లారి డ్రమ్స్ వాయిధ్యాలు మధ్యయువకులు డాన్స్ వేసుకొని మహా గణపతి స్వామిని ఊరేగింపు చేశారు. మహిళలు రంగులు చళ్ళుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో నీటి కుంటలో ఘనంగా స్వామివార్లను నిమర్జనం నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్నా పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. నిమర్జనంలో పాల్గొన్నా భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందజేశారు.